# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 155 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 26 - నవంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## ఏపీలో కొత్తగా 3 జిల్లాలు... సీఎం చంద్రబాబు ఆమోదం

కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు

రాష్ట్రంలో 29కి చేరనున్న మొత్తం జిల్లాల సంఖ్య

కొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్లు, ఒక మండలానికి గ్రీన్ సిగ్నల్

మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆయన ఆమోదముద్ర వేశారు. మంత్రుల కమిటీ సమర్పించిన నివేదికపై రెండు రోజుల పాటు సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, కొన్ని మార్పులతో ఈ ప్రతిపాదనలను అంగీకరించారు. మిగతా..2లో

## తిరుమలలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం..

డిసెంబర్ 30 నుంచి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు

సామాన్య భక్తులకు ప్రాధాన్యం.. తొలి మూడు రోజులు సర్వదర్శనానికే

వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని గణనీయంగా తగ్గించిన టీటీడీ

మొత్తం 8 లక్షల మందికి దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

నవంబర్ 27 నుంచి ఆన్‌లైన్‌లో టోకెన్ల రిజిస్ట్రేషన్




తిరుపతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త అందించింది. ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే వైకుంఠ ద్వార దర్శనాల తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 8 వరకు మిగతా..2లో

## బుధవరం 'మాక్ అసెంబ్లీ' మంగళగిరి విద్యార్థిని అభినందించిన మంత్రి లోకేశ్



- విద్యార్థిని, కుటుంబసభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన లోకేశ్
- వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 8వ తరగతి విద్యార్థిని కనకపుట్లమ్మ

అమరావతి : నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై స్పందిస్తారు. అందుకోసం పిల్లలకు చిన్నప్పటి నుంచి విద్యా బుద్ధులతో మిగతా..2లో

## రాయలసీమ రైతుల అభివృద్ధికి రూ.40 వేల కోట్లు

# 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు

- ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే
- రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సీఎం చర్చించారు.



మిగతాది 2లో

అమరావతి : రాయలసీమ రైతుల అభివృద్ధికి రూ.40 వేల కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు లక్ష్యంగా దీనిని రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతున్నందున వీటిని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై

## ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు


2లో..

- ★ దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం
- ★ 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- ★ పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన

## 12 గంటల ప్రయాణం 2 గంటలకు.. తిరుపతి మీదుగా దూసుకెళ్లనున్న బుల్లెట్ రైలు


2

- చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు మార్గంలో మార్పు
- తిరుపతి మీదుగా నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం
- తమిళనాడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రైల్వే
- 12 గంటల ప్రయాణ సమయం 2.20 గంటలకు తగ్గదల

### శతాబ్దాల నాటి గాయాలు ఇవాళ నయం అయ్యాయ్

## అయోధ్యలో ప్రధాని మోదీ

- భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచింద్న మోదీ
- అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు.



ఢిల్లీ : అయోధ్యలో ఎగురవేసిన ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని భారతీయ సాంస్కృతిక పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు. రామ భక్తుల సంకల్పం సిద్ధించిందని వ్యాఖ్యానించారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి తీర్మానం నెరవేరినట్లు తెలిపారు. రామరాజ్య వైభవాన్ని ఈ జెండా ప్రతిబింబిస్తుందని, శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందని అన్నారు. మిగతా..2లో

## నీతీశ్ కేబినెట్‌లో వారసుల హవా

# 26మంది మంత్రుల్లో 10మంది వారే

విపక్షం విమర్శలను ఎన్‌డీఏ ఎలా ఎదుర్కొంటుంది?

నీతీశ్ సర్కారులోని 10 మంది మంత్రులు రాజకీయ వారసులే

ప్రముఖ రాజకీయ కుటుంబాల నేతలకే మంత్రి పదవులు-

ఎమ్మెల్యేగా గెలవకున్నా మినిస్టర్ అయిన ఉపేంద్ర కుశ్వాహా కుమారుడు-

వారసత్వ రాజకీయాలపై అధికార, విపక్షాల వాగ్యుద్ధం




ఢిల్లీ : రాజకీయాల్లో బంధుప్రీతికి చోటు ఇవ్వని ఆదర్శ నేత బిహార్ సీఎం నీతీశ్ కుమార్. ఆయన కుటుంబం నుంచి ఇప్పటివరకు ఒక్కరు కూడా రాజకీయాల్లోకి రాలేదు. కనీసం తన కుమారుడికి ఎలాంటి పదవిని నీతీశ్ ఇచ్చుకోలేదు. అయితే ఆయన సారథ్యంలోని బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 26 మంది మంత్రుల్లో 10 మంది రాజకీయ వారసులే. ఆర్‌జేడీ, కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయంటూ ఎన్నికల ప్రచారం సమయంలో ఎన్‌డీఏ కూటమిలోని బీజేపీ, జేడీయూ ఊదరగొట్టాయి. తీరా ఎన్నికల్లో గెలిచాక, మంత్రుల ఎంపికలో వివిధ రాజకీయ కుటుంబాల వారసులకే పెద్దపీట వేశారు. ఇంతకీ మంత్రులైన రాజకీయ వారసులు ఎవరు? రాజకీయ వారసత్వం విషయంలో విపక్షాల విమర్శలను ఎన్‌డీఏ కూటమి ఎలా ఎదుర్కొంటుంది? దీన్ని రాజకీయ పండితులు ఏ కోణంలో చూస్తున్నారు? ఈ కథనంలో చూద్దాం.

**పార్టీల వారీ లెక్క: మంత్రుల్లో రాజకీయ వారసులు**

జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ సారథ్యంలోని బిహార్ సర్కారులో మొత్తం 26 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో 14 మంది బీజేపీకి, 8 మంది జేడీయూకు, ఇద్దరు ఎల్‌జేపీకి, ఒక్కొక్కరు హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్‌ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) మిగతా..2లో

## ఇతర పార్టీల్లో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోం


2లో..

- పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామన్న జగ్గారెడ్డి
- వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని స్పష్టీకరణ
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పినా విననని వ్యాఖ్య

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు..

# ఆ మున్సిపాలిటీలన్నీ విలీనం..

- జీహెచ్‌ఎంసీ విస్తరణకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది.
- ఓఆర్‌ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా జీహెచ్‌ఎంసీ విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్‌ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్ పేట్, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్‌లు, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, దమ్మాయి గూడ, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జీగీర్, మీర్‌పేట్, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్ నగర్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలు జీహెచ్‌ఎంసీలో విలీనం కాబోతున్నాయి. మరోవైపు మూడో డిస్కం ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కొత్త డిస్కం పరిధిలోకి రానున్నాయి. అదేవిధంగా 3 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**కేబినెట్ నిర్ణతయాలివే..**

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్‌ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్‌ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి

## పోవాలనుకుంటున్నారు


2లో..

- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్

## అసెంబ్లీలో నేనే సీనియర్.. కేసీఆర్ అక్కడ ఓడిపోయారు..

మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి వరుసగా ఏడు సార్లు గెలిచానని గుర్తు చేశారు. అసెంబ్లీలో కేసీఆర్ తర్వాత తానే సీనియర్ అని చెప్పారు. అయితే.. మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి మిగతా..2లో




# సంపాదకీయం

## కులాల లెక్కలతో జాతి నిర్మాణమా

కఠోర వాస్తవాలకు అక్షర రూపాలుగా, సిద్ధాంతాలుగా నిలిచినవి ఒకపట్టాన అంతరించిపోవు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలు ఫ్రెంచ్ విప్లవంతో హోరెత్తాయి. అవి సాకారం కావాలన్న తపన మనుషుల్లో బలంగా ఉండబట్టే ఇప్పటికీ అవి మారుమోగుతున్నాయి. మనుషులను తట్టిలేపుతూనే ఉన్నాయి. కడలి ఆటుపోటుల్లా కొంతకాలం వాటికి ప్రాబల్యం పెరగొచ్చు. తరగొచ్చు. పూర్తిగా సమసిపోవటమంటూ ఉండదు. సోషలిజం పేరుతో ఏర్పాటైన రాజ్యాలన్నీ కుప్పకూలిన తర్వాత మార్క్సిజం ప్రపంచం నుంచే అంతరించిపోతుందనే భావన కలిగింది. మానవమేధపై 150 ఏళ్ల మార్క్సిస్టు భావాల నియంతృత్వం తొలగిపోయిందని ఘనంగా ప్రకటనలూ వెలువడ్డాయి. ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభాలు కుదిపివేస్తున్నప్పుడూ, పర్యావరణం ప్రమాదస్థాయికి చేరుతోందన్న హెచ్చరికలు ప్రబలుతున్నప్పుడూ పరిష్కారాల అన్వేషణలో ఆ భావాలకు ప్రాధాన్యం ఏదో విధంగా వస్తూనే ఉంది. వాటిల్లో కొన్ని ఇప్పటి పరిస్థితులకు సరిపోకపోవచ్చు. కొన్నిటిని పరిపుష్టం చేయాల్సి రావొచ్చు, కొన్నిటిని వదులుకోవాల్సీ రావొచ్చు. కానీ అన్నిటినీ పూర్తిగా పక్కకుపెట్టే స్థాయికి మానవ సమాజం ఇంకా ఎదగలేదు. సంపద పంపిణీలో న్యాయబద్ధత ఉండాలనే మనుషుల యుగయుగాల తపనకు అక్షరరూపం ఇవ్వబట్టే అవి అంతరించటం లేదు. అలాగే మన చేతల్లో, చేతనలో, మంచిచెడుల అంచనాల్లో, ఎక్కువ తక్కువ కొలతల్లో కులదృష్టి ప్రబలంగా ఉన్నంతవరకూ 90 ఏళ్ల క్రితం అంబేడ్కర్ వ్యక్తంచేసిన భావాలకూ కాలదోషం పట్టదు. 'కులం పునాదులపై మీరు దేన్నీ నిర్మించలేరు. ఆ పునాదిపై జాతిని నిర్మించలేరు. ఆ పునాదిపై నైతికతను స్థాపించలేరు. ఆ పునాదిపై దేన్ని నిర్మించినా అది పగుళ్లు వారుతుంది. అసంపూర్ణంగా మిగిలిపోతుంది' అని అంబేడ్కర్ ఆనాడు చేసిన హెచ్చరికలో ఎంతో ప్రగాఢత, కఠోర సత్యం ఉన్నప్పటికీ సమకాలీన భారతం అందుకు వ్యతిరేక దిశలోనే వెళుతోంది. కులాలవారీగా మనుషులను లెక్కించి ఆ మేరకు పదవులూ, ఉద్యోగాలూ, విద్యా సీట్లనూ పంచాలన్న విధానాన్ని ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎంచుకుంటే.. బీజేపీ కూడా తన సిద్ధాంతాలను సవరించుకుని పరుగుపందెంలో రెండడుగులు ముందుకే వేసి అందరినీ ఆశ్చర్యపరచింది. లోక్‌సభ ఎన్నికల ప్రణాళికలో కులగణన గురించి ఒక్కప్రస్తావన కూడా లేకుండా జాగ్రత్తపడిన బీజేపీ, బిహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునో, కాంగ్రెస్‌కు గట్టి రాజకీయ ప్రచారాస్త్రం లేకుండా చేయాలనో దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది చివర నుంచి ప్రారంభమయ్యే జనాభాగణనలో కులాలను లెక్కించటానికి మంత్రివర్గం ఆమోదముద్ర కూడా వేసేసింది. కులాలకు సంబంధించి ఏ సమాచారాన్ని సేకరిస్తారన్న దాని గురించి ఇప్పటికింకా అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. కులాల వారీగా తలలెక్కలు తేల్చినంత మాత్రాన సామాజిక, ఆర్థికస్థితిగతులపై కొత్తవెలుగులేవీ ప్రసరించవు. ఎస్సీ, ఎస్టీల గణనకు సంబంధించి ఇప్పటి వరకూ అనుసరిస్తున్న పద్ధతులను మాత్రమే ఇతర కులాల తలలెక్కల విషయంలో అనుసరిస్తే ఎవరు ఎక్కడ ఉన్నారో తెలియటం చాలా కష్టం. సంపదల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాపరంగా ఒక కులం ముందంజలో ఉందా? బాగా వెనుకబడి ఉందా? అన్నది తెలుసుకోలేం. జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీలు కులాలవారీగా ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. వారి అక్షరాస్యతా శాతాన్ని సులువుగా తెలుసుకోవచ్చు. పట్టణ, గ్రామీణాల్లో నివసించే శాతాలనూ గ్రహించొచ్చు. ఇంకాస్త కష్టపడి కూడికలు వేయగలిగితే విద్యా స్థాయిలనూ లెక్కించవచ్చు. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగంలో ఎంతమంది పనిచేస్తున్నారో కూడా తెలుసుకోవచ్చు. ఇంతకుమించి సమాచారాన్ని తెలుసుకోలేం. కులంతో పాటు ఆర్థిక, ఉద్యోగ, విద్యా పరిస్థితులపై సర్వే చేపడితేనే కొంత సమగ్ర చిత్రం వస్తుంది. ఆస్తులు, సంపదల గురించి ప్రజలు పూర్తి సమాచారం వెల్లడించరు. అందుకే అది పరిమిత చిత్రంగానే ఉంటుంది. ఈ పరిమితి ఉన్నా బిహార్‌లో చేపట్టిన కుల సర్వేలోనే కొన్ని అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని బహిరంగపరచారు. మిగతా సర్వేల విషయంలో అదీ జరగటం లేదు. తెలంగాణలో చేపట్టిన సర్వేలో తేలిన కీలక విషయాలను ఇప్పటికీ వెల్లడించలేదు. కర్ణాటకలోనూ అదే చేశారు. రాజకీయంగా సున్నితమనుకున్న సమాచారాన్ని తొక్కిపట్టటం ఒక అలవాటుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను వర్గీకరించటానికి ఏర్పాటు చేసిన జస్టిస్ రోహిణీ కమిషన్ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయలేదు. అయిదున్నర ఏళ్లు కసరత్తుచేసి రూపొందించిన నివేదికను వెల్లడించటానికి రాజకీయ అవసరం ఇంకా రాలేదు. అనధికారికంగా వెల్లడైన సమాచారం ప్రకారం కేంద్ర జాబితాలో 2,633 బీసీ కులాలు ఉంటే అందులో కేవలం 40 కులాలు.. మొత్తం రిజర్వేషన్లలో 50 శాతాన్ని దక్కించుకున్నాయి. 994 కులాలు ఒక్క ఉద్యోగాన్నీ, ఒక్క విద్యా సీటునూ పొందలేదు. 1400 కులాలకు 1 శాతం కంటే తక్కువ ప్రాతినిధ్యం లభించింది. బిహార్ కులసర్వేలో వెల్లడైన విషయాలను పరిశీలించినా తేలేది అదే. అక్కడ ప్రభుత్వ ఉద్యోగాలు 20,49,370 ఉంటే 6,21,481 ఉద్యోగాల్లో ఓబీసీలు (జనాభాలో 27శాతం) ఉన్నారు. ఓబీసీల కంటే జనాభాలో ఎక్కువ ఉన్న ఈబీసీలకు (36శాతం) 4,61,725 ఉద్యోగాలు మాత్రమే దక్కాయి. మొత్తంగా చూస్తే బీసీలకు ఉద్యోగాల్లో 52శాతం వరకూ ప్రాతినిధ్యం లభించినా విడివిడి కులాల పరంగా లెక్కిస్తే నాలుగైదు కులాల ఆధిపత్యమే

## సైబర్ మోసాలకు ఏఐ విరుగుడు




టెలికమ్యూనికేషన్లు, ఇంటర్నెట్ వినియోగదారులపై రకరకాలుగా వల విసురుతున్న సైబర్ నేరగాళ్లు భారీ స్థాయిలో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. డిజిటల్ అరెస్టుల పేరిట దోచుకుంటున్నారు. ఇలాంటి మోసగాళ్లకు కృత్రిమ మేధ (ఏఐ) బాగా ఉపకరిస్తోంది. ఇప్పుడీ ఉపద్రవాన్ని ఎదుర్కోవడం టెలికం రంగం ముందున్న పెద్ద సవాలు. అయితే, ఈ సమస్యను ఎదుర్కోవడానికి ఏఐనే ఆయుధంగా మార్చుకోవాల్సి ఉంది. మానవ మేధతో చేసే పనులను యంత్రాలతో, అల్గోరిథమ్‌లతో చేయించడానికి తోడ్పడేదే ఏఐ. యంత్రాల్లో మానవ మేధను పోలిన నైపుణ్యాన్ని చొప్పించడం ఏఐ పని. అది ఇప్పటికే మానవుడికి తెలిసినదానికి మరింత పదునుపెట్టి ఉపయోగించుకోవడానికి తోడ్పడుతుందే తప్ప తెలియనిదాన్ని, కొత్త విషయాలను ఆవిష్కరించలేదు. మనిషి చాలా శ్రమించి, ఎంతో జాగ్రత్తగా చేయాల్సిన పనులను ఏఐ వేగంగా అవలీలగా చేసేయగలదు. అయితే, అవి ఎక్కువగా రొటీన్‌గా చేసే పనులే ఉంటాయి. డబ్బు, అధికారాలను మంచికీ చెడుకీ ఉపయోగించగలిగినట్లే- ఏఐని నిర్మాణాత్మక కార్యాలకూ, వినాశకర పనులకూ వాడొచ్చు. ఈ క్రమంలోనే సైబర్ నేరగాళ్లు జనాన్ని లాఘవంగా దోచుకోవడానికి ఏఐని దుర్వినియోగం చేస్తున్నారు. అయితే, అలాంటి నేరగాళ్ల ఆట కట్టించడానికి కృత్రిమ మేధ అంతకన్నా సమర్థంగా ఉపకరిస్తుంది.

### డిజిటల్ ఇంటెలిజెన్స్...

కేంద్ర టెలికం విభాగంలో వైర్‌లెస్ ప్లానింగ్, సమన్వయ విభాగ ఛత్రం కింద రేడియో ఫ్రీక్వెన్సీలను కేటాయించే స్థాయీ సలహా సంఘం(శాక్ఫా) ఒకటుంది. అది టెలికం స్పెక్ట్రమ్ నిర్వహణకు, అనుమతుల ప్రక్రియ వేగవంతానికీ ఏఐని ఉపయోగిస్తోంది. భారతదేశంలో వైర్‌లెస్ సర్వీసులకు గిరాకీ పెరిగిపోతున్న ఈ సమయంలో శాక్ఫా తన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తోంది. దేశంలో వినియోగదారుల సంఖ్య ఎక్కడ ఎక్కువగా ఉందో నిర్ధారించి అక్కడ కొత్త సెల్ టవర్ల ఏర్పాటుకు ఏఐ తోడ్పడుతుంది. టెలికం టవర్ల పరిస్థితి ఎలా ఉందో కనిపెట్టడానికి ఏఐ చోదిత డ్రోన్లు ఉపకరిస్తాయి. స్మార్ట్ స్పెక్ట్రమ్ మేనేజ్‌మెంట్‌కు ఏఐ కీలకమవుతుంది. విమానాశ్రయాల దగ్గర్లో ఎంత ఎత్తులో టవర్లు నిర్మించాలో ఏఐ సలహాలిస్తుంది. తద్వారా విమాన ప్రమాదాలను నివారిస్తుంది. నెట్‌వర్క్ పనితీరు సమర్థంగా ఉండేలా చూడటానికీ, విద్యుత్ కోత, అంతరాయాల గురించి ముందే హెచ్చరించడానికీ, నివారించడానికి కూడా ఏఐ తోడ్పడుతుంది. ఖాతాదారులకు ప్రత్యేక సేవలు అందించడమే కాదు, వైర్‌లెస్ నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులను అడ్డుకుంటుంది. ఫోర్జరీని, నకిలీ పత్రాలతో ఫోన్ కనెక్షన్లను తీసుకున్నవారిని వేగంగా కనిపెట్టడానికి టెలికం విభాగం ఏఐ, బిగ్‌డేటాలను ఉపయోగిస్తోంది. 2025 ఆగస్టులో అలా 82 లక్షల కనెక్షన్లను గుర్తించి తొలగించింది. సైబర్ నేరగాళ్లు భారతీయ ఫోన్ నంబర్లతో విదేశాల నుంచి కాల్స్ చేసి మనవాళ్లను మోసగిస్తున్నారు. ఆ కాల్స్‌ను గుర్తించి నిరోధించే పద్ధతిని టెలికం శాఖ, టెలికం సర్వీస్ ప్రొవైడర్లు రూపొందించారు. ఇలాంటి నేరాలను నివారించడానికి టెలికం విభాగం డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్(డీఐపీ)ను ప్రారంభించింది. ప్రస్తుతం రిజర్వు బ్యాంకుతోపాటు పలు బ్యాంకులు, పోలీసు, భద్రతా విభాగాలు, టెలికం సర్వీసు ప్రొవైడర్లు (టీఎస్పీ), ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ)తోపాటు మొత్తం 540 సంస్థలు డీఐపీలో చేరాయి. సైబర్ నేరాల గురించి హెచ్చరించడానికి టెలీకమ్యూనికేషన్ల విభాగం టెలికం సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (టీఎస్ఓసీ)ను నెలకొల్పింది. ఫిషింగ్ కాల్స్, నకిలీ ఎస్ఎంఎస్‌లను నిరోధించడానికి ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లను ఉపయోగించాల్సిందిగా ట్రాయ్ టెలికం కంపెనీలకు సూచించింది. 2020 జనవరి 10న ప్రారంభమైన ఐ4సీ సైబర్ నేరాలపై పోరులో పోలీసు, ఇతర భద్రతా సంస్థలతో చేతులు కలిపి పనిచేస్తోంది. టీఎస్పీలు నియోగించిన ఏఐ యంత్రాంగం 2024సెప్టెంబరు- 2025జూన్ మధ్య 4,830 కోట్ల స్పామ్ కాల్స్‌ను గుర్తించి, 3.20లక్షల బోగస్ లింకులను అడ్డుకుంది. 2025 సెప్టెంబరు నుంచి ఆర్ జియో, ఎయిర్ టెల్ సంస్థల ఏఐ ఆధారిత యంత్రాంగాల చలవతో ఖాతాదారులకు సైబర్ మోసాల వల్ల నష్టాలు 68.7 శాతం తగ్గాయి. మరో టెలికం సంస్థ వీఐ 25 కోట్ల మోసపూరిత ఎస్ఎంఎస్‌లను అడ్డుకుంది. 2025 మధ్య నుంచి బీఎస్ఎన్ఎల్ జాతీయ యాంటీ స్పామ్, యాంటీ ఫిషింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. బీఎస్ఎన్ఎల్‌తో క్లౌడ్ కమ్యూనికేషన్ల ప్రొవైడర్ టాన్లా చేతులు కలిపింది. టెలికం రంగంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలన్నీ సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడానికి తమ స్థాయిలో కృషి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కాలర్ ఐడీ, కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ (సీనాప్) సౌకర్యాలను ప్రవేశపెట్టనుంది.

పెట్టుబడులు అవసరం

ఈ ఏడాది అక్టోబరులో దిల్లీలో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, 6జీ, శాటిలైట్ కమ్యూనికేషన్లు, టెలికం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ ఉత్పత్తిలో, సైబర్ నేరాల నిరోధంలో భారత్ పురోగతిని వివరించారు. డిజిటల్ అంతరాలను అధిగమించడానికి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా ఏఐలో భారతీయ టెలికం రంగం పురోగమించాల్సింది ఎంతో ఉంది. ఏఐ మౌలిక వసతుల సృష్టికి భారీ పెట్టుబడులు అవసరం. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లలో నిపుణ సిబ్బంది కొరతను తీర్చాలి. 2024లో సైబర్ మోసాల వల్ల భారతీయులు సుమారు రూ.22,845 కోట్లు నష్టపోయారు. అంతకుముందు ఏడాదిలో కోల్పోయింది రూ.7,465 కోట్లు. అంటే ఒక్క ఏడాదిలో 206 శాతం ఎక్కువ సొమ్మును మోసగాళ్లు కాజేశారన్న మాట. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఏడాది భారతీయులు నష్టపోయే మొత్తం రూ.1.2 లక్షల కోట్లకు పైగానే ఉంటుందని కేంద్ర హోంశాఖ తెలిపింది. ప్రభుత్వం, మీడియా సంస్థలు ఎంతగా హెచ్చరిస్తున్నా విద్యావంతులు కూడా సైబర్ నేరగాళ్ల బారిన, డిజిటల్ అరెస్టుల ఉచ్చులో చిక్కుకుంటుండటం శోచనీయం. ఇలాంటి మోసాలను ముందుగానే గుర్తించి నివారించడానికి ఏఐని మరింత సమర్థంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

## అమెరికా ఆర్థికానికి సౌదీ 'చమురు'



పశ్చిమాసియాలో కీలక పరిణామాలు సంభవిస్తున్న వేళ సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా యాత్ర జరిపారు. రెండు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు అలా రంగం సిద్ధమైంది. ఎంబీఎస్‌కు వాషింగ్టన్‌లో ఘన స్వాగతం లభించడం, సౌదీ పట్ల అమెరికా వైఖరిని చాటిచెప్పింది. పశ్చిమాసియాలో పాగా వేయడానికి చైనా ప్రయత్నిస్తుండటంతో సౌదీ తన పట్టు నుంచి జారిపోకుండా అమెరికా జాగ్రత్త పడుతోంది. మొదటి నుంచీ సౌదీ-అమెరికా సంబంధాలకు చమురు వ్యాపారమే పునాది. చమురును డాలర్లలో విక్రయించడం అమెరికాకు లాభదాయకంగా ఉంటూ వస్తోంది. దీనికి ప్రతిగా సౌదీకి అమెరికా రక్షణ ఛత్రం అందించింది. ఇది ఉభయులకూ ప్రయోజనకరమైన బంధం. కానీ కొన్నేళ్లుగా ద్వైపాక్షిక సంబంధాలలో అనిశ్చితి చోటుచేసుకుంది. అమెరికా పూర్వ అధ్యక్షుడు బైడెన్ సౌదీ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపిస్తూ ఆ దేశాన్ని దూరంపెట్టినట్లుగా వ్యవహరించారు. తరవాత సౌదీ పర్యటనకు వెళ్లినా రెండు దేశాల మధ్య మునుపటి సౌహార్ద భావం కొరవడింది. అయినా ఆచరణీయ దృక్పథంతో, వ్యాపార మనస్తత్వంతో, భవిష్యత్తుపై దృష్టితో ఎంబీఎస్ తెగేదాకా లాగకుండా సంయమనం పాటించారు. చమురుపై ఆధారపడటం తగ్గించి సౌరశక్తి, కృత్రిమ మేధ సాయంతో సౌదీని ఆధునిక ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విజన్-2030ని చేపట్టారు. దాని కింద పలు మెగా ప్రాజెక్టులు చేపట్టారు. అవన్నీ విజయవంతంగా పూర్తికావాలంటే అమెరికా, ఐరోపా, చైనా వంటి దేశాలతో సహకారం, ఆర్థిక భాగస్వామ్యం తప్పనిసరి అని ఎంబీఎస్‌కు తెలుసు. బైడెన్ తరవాత అధికారంలోకి వచ్చిన ట్రంప్‌ది కూడా వ్యాపార మనస్తత్వం కావడంతో ఇరుపక్షాల మధ్య సహజంగానే సాన్నిహిత్యం ఏర్పడుతోంది.

### ట్రంప్ పశ్చిమాసియా అజెండా

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ పోరును ముగింపజేయడం, ఇరాన్ అణ్వస్త్ర తయారీ సామర్థ్యాన్ని దెబ్బతీయడం ట్రంప్ లక్ష్యాలు. తదనుగుణంగా ఆయన దృఢమైన చర్యలు తీసుకున్నారు. వైరి వర్గాలను సంప్రదింపులకు దిగేలా ఒత్తిడి చేశారు. అబ్రహాం ఒప్పందాలను అమలు చేయడం, ఇండియా పశ్చిమాసియా ఆర్థిక నడవా(ఐమెక్) ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం ట్రంప్ అజెండాలో ముఖ్యభాగాలు. పశ్చిమాసియాలో తన అజెండా అమలుకు అల్లుడు జేరెడ్ కష్నర్‌నూ, మాజీ దౌత్యవేత్త స్టీవెన్ విట్కాఫ్‌నూ నియమించారు. బైడెన్ హయాంలో పశ్చిమాసియాలో కోల్పోయిన అమెరికా పలుకుబడిని పునరుద్ధరించడానికి వీరు తెరవెనక కృషి చేశారు. వారి ప్రయత్నాలు తాత్కాలికంగా ఫలించినట్లే కనిపిస్తున్నాయి. కానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనాకు నిజమైన స్వయంప్రతిపత్తిని ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో గాజా యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గాజా పునర్నిర్మాణం కోసం ట్రంప్ రచించిన ప్రణాళికలకు ఇజ్రాయెల్ అంతర్గత రాజకీయాలు అడ్డుతగులుతున్నాయి. గాజాలో శాంతి సాధనకు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఐరాస భద్రతా మండలి ఆమోదించింది. ఈ క్రమంలో శాంతి స్థాపనకు ట్రంప్ ప్రయత్నాలు ఫలిస్తాయా అన్నది వేచిచూడాలి. గతంలో సౌదీ-ఇజ్రాయెల్ సంబంధాలు మెరుగుపడితేనే, సౌదీ-అమెరికా బంధం బలోపేతం అవుతుందనన్నట్లుగా వాషింగ్టన్ భావించేది. ట్రంప్ ఆ లంకెను తెంచేశారు. ఇజ్రాయెల్‌తో సంబంధాల మెరుగుదల అనేది ఇప్పట్లో సాధ్యమయ్యేది కాదని ఎంబీఎస్ అమెరికా పర్యటనలో తేల్చేశారు. హమాస్‌తో యుద్ధం విషయంలో పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకత తగ్గకపోవడమే ఇందుకు కారణం. ప్రభుత్వాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చుకోవాలని అభిలషిస్తున్నా ప్రజాభిప్రాయం కారణంగా కుదరకపోవచ్చు. అందుకే నేరుగా అమెరికాతో సంబంధాల బలోపేతానికే ఎంబీఎస్ అగ్రప్రాధాన్యం ఇస్తున్నారు. ట్రంప్ కూడా ఈ వాస్తవాన్ని అంగీకరించారు.

### ఉభయతారకంగా...

కృత్రిమ మేధ(ఏఐ), సెమీకండక్టర్ల వంటి అధునాతన సాంకేతికతల సముపార్జనకు సౌదీ అరేబియా ఆసక్తిగా ఉంది. చమురు సంపన్న సౌదీ నుంచి భారీ పెట్టుబడులను అమెరికా ఆశిస్తోంది. చమురుతో వచ్చే సంపాదనపైనే ఆధారపడితే చాలదని గ్రహించిన ఎంబీఎస్ అమెరికా టెక్ పరిశ్రమల్లో పెట్టుబడులకు అంగీకరించారు. అగ్రరాజ్యంతో రక్షణ బంధాన్ని పెంచుకోవాలని నిశ్చయించారు. సౌదీ పెట్టుబడులకు ప్రతిగా అత్యాధునిక ఎఫ్-35 యుద్ధ విమానాల విక్రయానికి ట్రంప్ సుముఖంగా ఉన్నారు. దోహాలో హమాస్ నాయకులపై ఇజ్రాయెల్ దాడి, ఇరాన్ ముప్పును దృష్టిలో ఉంచుకుని స్వీయరక్షణకు ఎఫ్-35లు అవసరమేనని సౌదీ భావిస్తోంది. అది నెరవేరే రోజు సమీపిస్తోంది. ఏఐ, చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లకు నెలవులుగా రూపాంతరం చెందాలని సౌదీ అరేబియా, యుఏఈ ఆశిస్తున్నాయి. ఈ రూపాంతరీకరణ చైనా ద్వారా కాకుండా తన ద్వారానే జరగాలని అమెరికా భావిస్తోంది. దానికి అన్ని రకాలుగా తోడ్పడతానని సౌదీకి భరోసా ఇచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా గత అధ్యక్షులకు భిన్నంగా ట్రంప్ పశ్చిమాసియాకు మళ్లీ అగ్ర ప్రాధాన్యం కల్పిస్తున్నారు.

## కోరుకుందాం మనసారా!



పుట్టిన రోజని కాస్త తొందరగా లేచి, తయారయ్యి, దగ్గర్లోని గుడికెళ్లి దర్శనం చేసుకున్నాను. గుడిమెట్ల మీద కూర్చుని కొబ్బరి ముక్కను నోట్లో వేసుకుంటూ అటువైపు చూశాను. పెళ్లై వారం కూడా అయినట్లు లేదు. పసుపు రాసుకున్న ఆ అమ్మాయి కాళ్లు పచ్చగా పసిడి రంగులో మిలమిలలాడుతున్నాయి. గంధం పూసిన బుగ్గలు నిగనిగా మెరుస్తున్నాయి. జడ పొడవునా కనకాంబరాలు కళకళలాడుతున్నాయి. భుజం చుట్టూ చేయి వేసి అతడేదో అన్నాడు, సిగ్గు బరువు మోయలేక ఆమె కళ్లు రెండూ కిందికి వాలిపోయాయి. అన్యోన్యంగా ఉన్న ఆ జంటను చూడగానే మనసులో ఒకలాంటి హాయి! సంతకు వెళ్లి కావాల్సిన కూరగాయలన్నీ కొనుక్కుని ఇంటిముఖం పట్టాను. రోడ్డుకు అవతలివైపు మరో జంట కనిపించింది. మూడేళ్ల కూతుర్ని భుజాల మీద కూర్చోబెట్టుకుని, కింద పడకుండా ఒక చెయ్యి ఆమె వీపు మీద వేసి, మరో చేత్తో కిరాణా సామాను ఉన్న సంచిని పట్టుకున్నాడు భర్త. అతని పక్కనే తలపైన చిన్న కట్టెలమోపుతో చంకలో బుడ్డోణ్ని ఎత్తుకుని, మరో చేత్తో టిఫిను డబ్బా పట్టుకుని ఉంది భార్య. మొక్కజొన్న పొత్తులు అమ్ముతున్న ముసలావిడ దగ్గర బేరమాడుతున్నారు. బాధ్యతా బంధమూ పెనవేసుకున్నట్లున్న ఆ కుటుంబాన్ని చూడగానే కడుపు నిండిపోయింది! రోజంతా ప్రయాణం చేసి అలసిపోయి ఉన్న సూర్యుణ్ని సాగనంపడానికి వాకింగ్ పేరు చెప్పి చెరువు గట్టునున్న పార్కుకు వెళ్లాను. అటునుంచి ఇటు, ఇటునుంచి అటు రెండు రౌండ్లు నడిచి ఒక బెంచీలో కూలబడ్డాను. వారాంతం అనేమో ఫోన్లకి సెలవిచ్చి చాలా మందే పార్కుకు వచ్చారు. చిన్న చిన్న పిల్లలు, రంగు రంగుల దుస్తుల్లో సీతాకోక చిలుకలల్లే తుళ్లుతున్నారు. బుజ్జి బుజ్జి పాదాలకు బుల్లి బుల్లి బూట్లు వేసుకుని, అడుగేసినప్పుడు అవి కీచు కీచుమంటుంటే ఇంకొంచెం హుషారుగా పరుగులు పెడుతున్నారు. వారిని మురిపెంగా చూసుకుంటున్న అమ్మానాన్నల ఆనందం చూడగానే, అప్పటివరకూ అలసిన శరీరం సేదతీరినట్లు అనిపించింది. పక్క బెంచీ వైపు చూద్దును కదా డెబ్బైల్లో ఉన్న ఒక జంట... ప్రశాంతంగా కూర్చుని కబుర్లు చెప్పుకొంటూ వేయించిన వేరుశనగ పప్పు కొనుక్కుని తింటున్నారు. అది చూసి నా కడుపు ఇంకా నిండిపోయిందనుకోండి! గుళ్లో పడుచు జంటతో మొదలుపెట్టి పార్కులో పిల్లలూ పెద్దల వరకూ ఎంతో సహజాతిసహజంగా ఉన్న ఆ దృశ్యాలను చూసినప్పుడు కలిగిన మానసిక అనుభూతిని మాటల్లో చెప్పలేం. ఎక్కడైనా, ఎవర్ని చూసినా మనకలాంటి అనుభూతి కలిగినప్పుడు వాళ్లందరూ చల్లగా ఉండాలని, వారి అనుబంధం కలకాలం ఉండిపోవాలని, సంతోషం వారి గుండెల్లో ఎప్పటికీ నిండిపోవాలని ఒకసారి మనసారా కోరుకుందాం. మనకోసం కాకుండా పక్కవాళ్ల కోసం కోరుకున్న కోరిక తప్పక నెరవేరుతుందట. మనం కూడా ఏదో ఒక రోజు, ఎవరికో ఒకరికి పక్కవాళ్లం అవుతాం కదా! ఏమంటారు?

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
బుధవారం- 26 - నవంబర్- 2025

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026పై శిక్షణ కార్యక్రమం





అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త/ నవంబర్ 25 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026కు సంబంధించి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు 27వ తేదీలోపు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు, ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించగా, ఈ విషయమై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న వారి జాబితా ప్రకారం 2025 ఓటర్ లిస్ట్ లో వారి వారసులతో మ్యాపింగ్ చేయమని, పెండింగ్ క్లయిమ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు, ఈఎస్ఏఎస్ లు వారి నియోజకవర్గాలలో బిఎల్ఓలు, సూపర్ వైజర్ లు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు, ఈఎస్ఏఎస్ లు పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్మూలన లక్ష్యంతో ఇంటింటా సర్వే

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్



పులివెందుల**కదిలించే వార్త/ నవంబర్ 25 :** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తేర్నంపల్లె లో సోమవారం రాత్రి ఇంటింటా ఫైలేరియా సర్వే నిర్వహించడమైనది. ఈ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రక్త నమూనాలు సేకరించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ ఫైలేరియా అనేది క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాది సోకుతుంది ఫైలేరియా ఉన్న వ్యక్తిని దోమ కుడుతుంది. ఆ వ్యక్తి రక్తంలో ఉన్న మైక్రోఫైలేరియా దోమ శరీరంలోకి వెళ్తాయి. దోమలో అవి అభివృద్ధి చెందుతాయి తర్వాత ఆ దోమ ఇంకో ఆరోగ్యవంతమైన వ్యక్తిని కుడితే, ఆ లార్వాలు కొత్త వ్యక్తి రక్త నాళాల్లోకి వెళ్ళి లింఫ్ నాళాల్లో పెరిగి పెద్ద పురుగులుగా మారతాయి.దీని వలన క్రమంగా లింఫ్ బ్లాకేజీ ఏర్పడి వాపులు వస్తాయి. ఎక్కువగా దోమలు పెరిగేప్రదేశాలు. కాలువలు,డ్రైనేజీ,నిల్వ నీరు,చెత్త గుట్టలు,మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు పెరుగుతాయ. అని డాక్టర్ : ఖాజా మౌనిద్దీన్ అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, దోమలు వృద్ధి చెందకుండా నీటి డ్రమ్ములపైన, తొట్లపైన మూతలు ఉంచాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కాలువలు, చెత్త గుంతలను శుభ్రం చేస్తూ ఉండాలి,రాత్రి తప్పనిసరిగా దోమతెరాలు వాడాలి, ఫైలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలి అని సిద్దయ్య తెలిపారు ఈ కార్యక్రమములో పి.హెచ్.ఎన్. కుసుమకుమారి, సూపర్ వైజర్ ఆసియా బేగం, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆరోగ్య కార్యకర్తలు ఆదిలక్ష్మి, దీవెనమ్మ,అనురాధ, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఆశా కార్యకర్త భవానీ పాల్గొన్నారు.ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్మూలన లక్ష్యంతో ఇంటింటా సర్వే

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్



పులివెందుల**కదిలించే వార్త/ నవంబర్ 25 :** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తేర్నంపల్లె లో సోమవారం రాత్రి ఇంటింటా ఫైలేరియా సర్వే నిర్వహించడమైనది. ఈ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రక్త నమూనాలు సేకరించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ ఫైలేరియా అనేది క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాది సోకుతుంది ఫైలేరియా ఉన్న వ్యక్తిని దోమ కుడుతుంది. ఆ వ్యక్తి రక్తంలో ఉన్న మైక్రోఫైలేరియా దోమ శరీరంలోకి వెళ్తాయి. దోమలో అవి అభివృద్ధి చెందుతాయి తర్వాత ఆ దోమ ఇంకో ఆరోగ్యవంతమైన వ్యక్తిని కుడితే, ఆ లార్వాలు కొత్త వ్యక్తి రక్త నాళాల్లోకి వెళ్ళి లింఫ్ నాళాల్లో పెరిగి పెద్ద పురుగులుగా మారతాయి.దీని వలన క్రమంగా లింఫ్ బ్లాకేజీ ఏర్పడి వాపులు వస్తాయి. ఎక్కువగా దోమలు పెరిగేప్రదేశాలు. కాలువలు,డ్రైనేజీ,నిల్వ నీరు,చెత్త గుట్టలు,మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు పెరుగుతాయ. అని డాక్టర్ : ఖాజా మౌనిద్దీన్ అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, దోమలు వృద్ధి చెందకుండా నీటి డ్రమ్ములపైన, తొట్లపైన మూతలు ఉంచాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కాలువలు, చెత్త గుంతలను శుభ్రం చేస్తూ ఉండాలి,రాత్రి తప్పనిసరిగా దోమతెరాలు వాడాలి, ఫైలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలి అని సిద్దయ్య తెలిపారు ఈ కార్యక్రమములో పి.హెచ్.ఎన్. కుసుమకుమారి, సూపర్ వైజర్ ఆసియా బేగం, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆరోగ్య కార్యకర్తలు ఆదిలక్ష్మి, దీవెనమ్మ,అనురాధ, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఆశా కార్యకర్త భవానీ పాల్గొన్నారు.ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా...సీఎం చంద్రబాబు రైతుపక్షం విడవలేదు : బిటెక్ రవి

### రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న బిటెక్ రవి





పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 25 :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 'రైతన్న మీకోసం' ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా, నేడు సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.లి రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు, సూచనలు తెలుసుకొని, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను వివరించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి , కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి . ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి ,సింహాద్రిపురం సింగిల్ విండో సోసిటీ చైర్మన్ పీజీ గోపాల్ రెడ్డి, పుప్పాల శ్రీధర్ రెడ్డి , రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసమే కూటమి ప్రభుత్వం...



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 25 :** రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కణేకల్ మండలం, కణేకల్ మేజర్ పంచాయితీ, మారేంపల్లి గ్రామంలో, వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం.కార్యక్రమంలో కణేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి , మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు , మాజీ మండలం కన్వీనర్ లాలెప్ప ,చంద్ర, చందబాషా. మాబు , వెంకటేష్ చౌదరి.ఈరప్ప .వరుణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..... ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ ఓ సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది....

# త్వరలో గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
అనుమతులు రాగానే రిజర్వాయర్ నిర్మాణం
గుడిపల్లి రిజర్వాయర్ తో గోరంట్లకు సాగు, తాగునీరు
పంచసూత్రాలతో అన్నదాతలకు మేలు
జగన్ వి చిల్లర రాజకీయాలు : మంత్రి సవిత
గుమ్మయ్యగారి పల్లిలో 'రైతన్నా మీ కోసం'..





గోరంట్ల/ పెనుకొండ, **కదిలించే వార్త/ నవంబర్ 25 :** గోరంట్ల/ పెనుకొండ : త్వరలో కుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నామని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని, అనుమతులు రాగానే ఆ రిజర్వాయర్ పనులు ప్రారంభించి, గోరంట్లకు సాగు, తాగునీరందివ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అన్నదాతలకు మేలు కలిగేలా రైతన్నా మీకోసం కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచసూత్రాల విధానాలపై రైతులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించనున్నామన్నారు. సమయం, సందర్భం లేకుండా జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంక్షేమంతో పాటు సంపద సృష్టి, ఉపాధి కల్పనే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ముఖ్యంగా రైతులకు మేలు చేసేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఇటీవలే అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత నిధులు మంజూరు చేశామన్నారు. 46.85 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రూ.3,135 కోట్లు జమ చేశామన్నారు. ఇప్పుడు రైతన్నా మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాల విధానాలపై నేరుగా రైతుల ఇళ్లకే వెళ్లి వివరించనున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు.

### గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి

గోరంట్లకు సాగు, తాగునీరు అందించడానికి గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ప్రతిపాదనలు సైతం పంపామని వెల్లడించారు. అనుమతులు రాగానే, ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయనున్నామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కుడి కాలువ ద్వారా గుడిపల్లి రిజర్వాయర్ కు నీరు తీసుకొచ్చి చిలమత్తూరు, గోరంట్లకు నీరందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో గోరంట్లలో రూ.8.50 కోట్లతో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. త్వరలో రూ.3 కోట్లతో 62 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక బీసీ హాస్టల్ ను రూ.20 లక్షలతో మరమ్మతులు చేశామన్నారు. గోరంట్ల మండలానికి కొత్తగా రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

### జగన్ వి చిల్లర రాజకీయాలు

అనంతరం మంత్రి సవిత...తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సత్యసాయి జిల్లాలో 43 వేల మంది రైతులకు రూ.190 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 12 వేల మందికి రూ.8 కోట్లు అందజేసినట్లు తెలిపారు. జగన్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమయం, సందర్భం లేకుండా, జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా రపా...రపా...అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఉన్న 11 సీట్లు వచ్చే ఎన్నికల్లో కోల్పోవడం ఖాయమని మంత్రి సవిత జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి భాగస్వామ్యంతో వారసత్వ కట్టడాల పరిరక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త/ నవంబర్ 25 :** ప్రజలందరి భాగస్వామ్యంతో వారసత్వ కట్టడాల పరిరక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు పురావస్తు ప్రదర్శన శాలలో పురావస్తు ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్, డిస్కవర్ అనంతపురము, లేడీస్ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ లు సంయుక్తంగా ఏడు రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ వారసత్వ వారోత్సవాలు-2025 ఘనంగా ముగియగా, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఈనెల 19వతేదీ నుంచి ఈరోజు వరకు నిర్వహించడం జరిగిందని, రాష్ట్ర పురావస్తు %ఠ% ప్రదర్శన శాలల





శాఖ, ఇంటాక్, డిస్కవర్ అనంతపురం, లేడీస్ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ లు సంయుక్తంగా ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇంటాక్ సంస్థ, డిస్కవర్, లేడీస్ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ లాంటి సంస్థలు వారసత్వ కట్టడాల పరిరక్షణకు ముందుకు వచ్చి వాటిని కాపాడుకోవడమేకాక, వాటిని ప్రమోట్ చేసే బాధ్యతను తీసుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నెలకొకమారు ఏదో ఒక చోట చేస్తుండాలని, అలాంటప్పుడే పిల్లలకు మరియు ప్రజలకు మన సంస్కృతి, వారసత్వం గురించి అవగాహన వస్తుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిల్పారామం, ఆర్కియాలజీ మ్యూజియం, తదితర వాటికి పిల్లలను తీసుకువెళ్లాలన్నారు. అవుట్ డోర్ కార్యక్రమాల్లో పాల్గొనాలని, ప్రపంచ వారసత్వ వారోత్సవాలను విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ సహాయ సంచాలకులు స్వామి నాయక్ మాట్లాడుతూ వారోత్సవాలు విజయవంతముగా ముగియడం జరిగిందని, మొదటి రోజున హెరిటేజ్ వాక్ మొదలుకొని, నాణేములు మరియు స్టాంప్స్ ప్రదర్శన, పద్య పఠనం, మానవ మనుగడలో చెట్ల పాత్ర సంప్రదాయ వంటలు ల వంటి కార్యక్రమాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ రామకుమార్, డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, లేడీస్ క్లబ్ సెక్రటరీ పద్మ నారాయణ రెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ జయంతి, ఇంటాక్ కో కన్వీనర్ పిడతల కృష్ణమూర్తి, జిల్లా పర్యటకాధికారి జయకుమార్ బాబు, ఇంటాక్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ రియాజుద్దీన్ అహమ్మద్, డాఎం సిగిలిరేవు రామాంజినేయులు, టి.వి.రెడ్డి, యాడికి సూర్యనారాయణ రెడ్డి, ఒంటెద్దు రామలింగారెడ్డి, అశోకవర్ధన్ రెడ్డి మరియు పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు పంచసూత్రాలు

### రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న బిటెక్ రవి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25 :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 'రైతన్న మీకోసం' ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా, మంగళవారం సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి),అగ్రికల్చర్, హార్టికల్చర్, వ్యవసాయ అధికారులులి రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు, సూచనలు తెలుసుకొని, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి, కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప శ్రీనివాసులు రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని చేపట్టింద న్నారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధకశాఖ అసి స్టెంట్లు, సచివాలయ అధికారులు, గ్రామ అభ్యుదయ రైతు సహకార సంఘం సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో గ్రామ కమిటీగా మూడు టీమ్‌లుగా ఏర్పడుతాయన్నారు. ఒక్కొక్క టీమ్ రోజు 30 మంది రైతుల ఇళ్లకు వెళ్లి నీటి భద్రత, డిమాండ్, ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసిసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు నిర్వహించి యాక్షన ప్లాన గురించి అవగాహన కల్పిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి ,సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి ,సింహాద్రిపురం సింగిల్ విండో సోసిటీ చైర్మన్ పీజీ గోపాల్ రెడ్డి,,పుప్పాల శ్రీధర్ రెడ్డి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల మాట వింటే నైతిక విలువలు అలవాటవుతాయి

### అమ్మకు చెప్పలేని పని జీవితంలో పిల్లలు ఎప్పుడు చేయకూడదు

### మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25 :** తల్లికి చెప్పలేని పనిని పిల్లలు ఎప్పటికీ చేయకూడదని చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమాన్ని బ్రాహ్మణ పల్లె జడ్పీ హైస్కూల్లో స్కూలు లో టీవీ ద్వారా వీక్షింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకట్రాంరెడ్డి పాల్గొని విద్యార్థి ,విద్యార్థినులను ఉద్దేశించాయని మాట్లాడుతూ తల్లి ఎంత గొప్పదో తండ్రి అంత గొప్పవాడు. జీవితాంతం దైవంతో సమానంగా చూడాలి అని వారికి తెలిపారు. భగవంతుడే తండ్రి రూపంలో ఉన్నాడు. మన కంటికి కనపడని భగవంతుడు తండ్రి రూపంలో ఉన్నాడు అన్నారు. బిడ్డలు వృద్ధిలోకి రావాలని అహర్నిశలు కోరుకునే వ్యక్తి తండ్రి అన్నారు. పిల్లల కోసం ఏ త్యాగం చేయడానికైనా తండ్రి సిద్ధంగా ఉంటాడు అన్నారు. అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన అబ్రహం లింకన్ , లతా మంగేష్కర్ తండ్రి గొప్పదనం గురించి ఎన్నో సందర్భాల్లో చెప్పారన్నారు. తండ్రి మాటను పెడచెవిన పెట్టవద్దు అనితల్లిదండ్రుల మాట వినడం నేర్చుకుంటే మీకు నైతిక విలువలు చాలా అలవాటవుతాయి అని తెలిపారు.అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడు చేయకూడదు అని విద్యార్థులకు తెలిపారు.

## మండల మహిళ సమాఖ్య మహాసభ కార్యక్రమం



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25 :** వేముల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహాసభ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి సతీమణి లక్ష్మి , పార్థసారధి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి . ఏపిఎం ఆంజనేయులు పాల్గొన్నారు . ఈ మహాసభ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలును మహిళా సంఘాల సభ్యులు ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలు తీసుకున్న రుణాల తో చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పెద్ద వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. మహిళలు ఆర్థికంగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. మహిళ సంఘ సభ్యురాలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రంలో జగన్ క్యాంపు కార్యాలయం

పులివెందులలో ప్రజా దర్బార్ నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి
జగన్ ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన నాయకులు ,కార్యకర్తలు అభిమానులు
సీఎం సీఎం అంటూ నినాదాలు చేసిన ప్రజలు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25 :** పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడవ రోజు పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆయన కార్యాలయాన్ని చేరుకున్నారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా , నియోజకవర్గాల నుండి పలు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను , కార్యకర్తలను, అభిమానులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కరణకు కృషి చేస్తామన్నారు. అంతకుముందుగా కార్యాలయం జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి తో ఫోటోలు దిగేందుకు యువత ఉత్సాహం చూపించారు. వారితో మమేకమై జగన్మోహన్ రెడ్డి వారికి సెల్ఫీ ఫోటోలు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను కార్యకర్తలను ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బార్ గేట్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో లోపలికి పంపించారు.

## నేడు భారత రాజ్యాంగ దినోత్సవం

### ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కోలా ప్రసాద్



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25 :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో సంవిధాన్ దివస్' అని కూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారని , ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, కెపి ఫౌండేషన్ అధినేత డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1949 నవంబర్ 26న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, ఇది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని ఆయన అన్నారు.రాజ్యాంగ దినోత్సవం అంటే నవంబర్ 26 , 1949 న భారత రాజ్యాంగాన్ని ఆమోదించడాన్ని సూచిస్తుంది అన్నారు. ఇది భారతదేశం యొక్క ప్రజాస్వామ్య విలువలను , న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వంపై అవగాహనను ప్రోత్సహిస్తుం దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నుస్మరించుకుందామన్నారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** ఈ కొత్తపల్లి, ఎర్రబెల్లి తండా లలో రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి. మంగళవారం మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఈ కొత్తపల్లి మరియు ఎర్రబెల్లి తండాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కొత్తపల్లిలో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఏ పి ఎమ్ ఐ పి -ఏ పిడి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ ఉంది అని తెలిపారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీపై మేలైన విత్తనాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, మెరుగైన మార్కెటింగ్ కొరకు ఈనాం పద్ధతి, వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతి ద్వారా వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలు పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ఉంది. ఈ కార్యక్రమాలను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతు సోదరులు అర్హులై ఉండి లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే సంబంధిత వ్యవసాయ అసిస్టెంట్ ను కలిసి నమోదు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రెడ్డి, శ్రీలత మరియు ఇంతియాజ్ పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు వైకాపా పార్టీ వదలను

## టిడిపి నుండి వైకాపా పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్

## పార్టీలో చేరిన వారికి కండువాలు వేసిన ఎంపీ



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న మాజీ కౌన్సిలర్ కోమెర నాగరాజు, కుటుంబ సభ్యులు మంగళవారం జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి సమక్షంలో టిడిపి నుండి వైకాపా పార్టీ తీరు తప్పించుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జిలు వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంతు రెడ్డి లు వైకాపా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ నేను మనస్థాపానికి గురై నా సొంత నిర్ణయంతోనే టిడిపిని వదిలి వైకాపా పార్టీలో చేరడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా అన్నారు. ఇక నా కట్టే కాలే వరకు వైయస్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కడియాల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజకులు రాజకీయంగా ముందుకు రావాలి

## చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పిలుపు



ఆత్మకూర్/**కదిలించే వార్త/ నవంబర్ 25:** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దమ్మకుంట చెరువు కట్ట వద్ద రజకుల ఆరాధ్య దైవం మండేలయ్య%-%సీతాదేవి దేవాలయం గ్రామ కుల పెద్దలు, స్థానిక రజక సంఘాల సహకారంతో నిర్మించారు. తాజాగా దేవాలయంలో తొలి పూజ అయిన గణపతి పూజను వేదపండితుడు ఉప్పునూతల బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తరువాత సమావేశంలో మాట్లాడిన చిట్యాల శ్వేత అన్నారు. ఆత్మకూర్ మండలంలో ఇలాంటి మండేలయ్య దేవాలయం ఎక్కడా లేనంత అద్భుతంగా నిర్మించడం రజకుల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. రజకులు కేవలం కులవృత్తి వరకే పరిమితం కాకుండా, రాజకీయాల్లో అడుగుపెట్టి ఎదగాల్సిన అవసరం ఉందని, వారి పిల్లలు ఉన్నత విద్య పొందేలా ప్రతి కుటుంబం శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. రజకుల సమస్యలు ఏవైనా ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేస్తానని ఆమె కుల పెద్దలకు హామీ ఇచ్చారు.




గ్రామానికి వచ్చిన చిట్యాల శ్వేతను రజకుల సంఘాలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు రాసమల్ల పోషాలు, కొత్తపెల్లి సారంగం, పరికరాల సారంగం, జల్లారపు రాజన్న, దురిశెట్టి రాంబాబు, శనిగరం వీరన్న, యువ నాయకులు దురిశెట్టి శ్రవణ్, దురిశెట్టి రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ సంగీత, ఉడత మహేందర్, మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడిగా పీజీ రాజగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న సందర్భంగా, నాకు సంపూర్ణ మద్దతు మార్గదర్శకత్వం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మరియు టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటీ %డ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కిలినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సింహాద్రిపురం మండల ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని గుర్తించి, ఈ బాధ్యతకు నన్ను నిలబెట్టి, ప్రోత్సహించిన పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జ్ బిటెక్ రవి కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బాధ్యతను స్వీకరించిన తరువాత, సొసైటీ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సభ్యుల ప్రయోజనాల కోసం పారదర్శక వ్యవస్థను అమలు చేస్తూ నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.పి.జి. రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర కాలేజీలో రెండో రోజు ఉత్కంఠ భరితంగా క్రీడలు





పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "రెండో రోజు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల క్రీడలు మరియు ఆటల పోటీలు ఉత్కంఠగా సాగాయి". ఈ పోటీలలో వివిధ కళాశాల విద్యార్థి జట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్ మరియు టేబుల్ టెన్నిస్ ఫైనల్ పోటీలో బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టు విజేతగా నిలిచింది, చెస్ ఫైనల్స్ పోటీలలో ఉదయగిరి వ్యవసాయ కళాశాల జట్టు విజయం సాధించింది, క్యారమ్స్ ఫైనల్స్ పోటీలో బాపట్ల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల జట్టు విజయం సాధించింది, బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ పోటీలో నైరా వ్యవసాయ కళాశాల జట్టు విజయం సాధించింది. రెండవ రోజున బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్ సంబంధించి క్రీడా పోటీలు కొనసాగాయి. ఈ పోటీల సమన్వయాన్ని విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి.రామచంద్ర రావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, విశ్వవిద్యాలయ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరయ్యారు.

# నేడే శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టి జాతర మహోత్సవం

వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ ఇంటి నుంచి బోనం బయలుదేరి పురవిధుల గుండ ఊరేగింపు గా షష్టి బోనం

అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు


భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన పాలక మండలి

కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు.





పరకాల**కదిలించే వార్త/ నవంబర్ 25 :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో దైవిక మహిమతో ప్రముఖ ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో షష్టి జాతర మహోత్సవం నేడు ప్రారంభం కానుంది. సాక్షాత్ పార్వతి దేవి తపస్సు ఫలితంగా ప్రతిష్ఠించిన దైవిక లింగంగా వెలసిన ఆలయం, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే జాతర కారణంగా భక్తుల రద్దీతో నిత్యం కళకళలాడుతుంది. జాతర సమయంలో ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో నిండి ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంటాయి. మంగళవారం సాయంత్రం ఆలయంలో పసుపుతో స్వామికి అభిషేకం చేసి అష్టదిగ్బంధనం చేయడం జరుగుతుంది. బుధవారం అనగా నేడు వంశాను గత అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ ఇంటి నుండి సాయంత్రం నాలుగు గంటలకు బోనం ప్రారంభించేముందు సాంప్రదాయ పూజలు మంగళ వాయిద్యాలతో ప్రత్యేక నైవేద్యాలు నిర్వహిస్తారు. ఇట్టి శుభ సమయాన కోరిన కోరికలు తీరాలన్న, సంతానం కావాలన్నా సంతానం కానీ దంపతులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేస్తారు. అనంతరం అంగరంగ వైభవంగా మేళతాళాలతో భక్తి ప్రపత్తులతో జంగమయ్య శరభ శరభ నినాదాలతో షష్టి బొనం పురవీధుల నుండి బయలుదేరి స్వామివారి గర్భాలయంలో ప్రవేశించగానే ముందు రోజు అభిషేకం చేసిన పసుపు కుంకుమగా మారి కుంకుమేశ్వరుడిగా మారిపోతాడు అని ప్రశస్తి. పిలిస్తే పలికే స్వామి కోరిన కోరికలు తీర్చే కుంకుమేశ్వరుడి మహిమలు కళ్ళారా వీక్షిస్తూ స్వామి వారి కరుణాకటాక్షాలు పొందిన భక్తులు కోకోళ్ళలు. ఈ



ఏడాది జాతర కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఘట్టాలలో ప్రధానమైన షష్టి బోనంను బుధవారం సాయంత్రం 4 గంటలకు వంశాను గత అర్చకుల ఇంటి నుండి ఆలయానికి తీసుకురానున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు సమిష్టి పాల్గొనడం అత్యంత ప్రాముఖ్యమైందని పేర్కొంటూ, సకాలంలో భక్తులు పుర ప్రముఖులు ఆలయ ప్రాంగణానికి చేరుకోవాలని కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కోలుగూరి రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఇట్టి జాతర సంబరాలను భక్తులు కుటుంబ సమేతంగా ప్రత్యక్షంగా దర్శించు కోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా ప్రత్యేక దర్శనం, అన్న సమర్పణ కార్యక్రమాలు కూడా ఉండనున్నాయి. పరకాల పట్టణం పరిసర ప్రాంతాల భక్తులు పెద్దఎత్తున పాల్గొని శ్రీ కుంకుమేశ్వర స్వామి కటాక్షం పొందాలని ఆలయ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఈఓ వెంకటయ్య, ప్రధానార్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, ఆలయ ధర్మకర్తలు డాక్టర్ సరోజన, కందుకూరి శ్రీధర్, తోట రవి, గోవింద సంధ్య, ప్రజాపత్ సవలారం, గౌరీశెట్టి నవీన్ లు పాల్గొన్నారు.

# వైసిపి వీర విధేయుడు దర్బార్ ఇకలేడు

## సొంత ఖర్చులతో వైయస్సార్ విగ్రహాన్ని నిలిపిన దర్బార్

## దర్బార్ అంత్యక్రియల కు పది వేలు ఆర్థిక సహాయం

## వైసీపీ ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ



కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 25:** నియోజకవర్గంలో వైసీపీకి వీర విధేయుడు జగన్మోహన్ రెడ్డికి అపార భక్తుడు వైసిపి పార్టీకి అహర్నిజం వెన్నంటి ఉండి కష్టపడి పనిచేసిన స్వచ్ఛంద కార్యకర్త బత్తల దర్బార్(36) మంగళవారం గుండెపోటుతో కడపలోని ఆసుపత్రిలో ఆకస్మికంగా మృతి చెందాడు.కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన బత్తల దర్బార్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు వైయస్సార్ కుటుంబానికి వీర విధేయుడుగా ఉన్నాడు.దివంగత వైయస్సార్ , ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి దర్బార్ కు వల్లమాలిన అభిమానం.వైయస్ కుటుంబం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడేంత గుణాన్ని కలిగి వారి మీద వీరాభిమానాన్ని పెంచుకున్నాడు.వేల రూపాయలు తన సొంత ఖర్చులతో వైయస్సార్ విగ్రహాన్ని తెచ్చి తుమ్మలూరు క్రాస్ వద్ద ఏర్పాటుచేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న విధేయతను చాటుకున్నాడు.కష్టకాలంలో వైసీపీకి అండగా ఉండి పార్టీ కోసం తీవ్ర కృషి చేశాడు .ఆయన రక్తంలోని ప్రతి అణువులో వైయస్సార్, జగన్ అనే పేర్లే వినిపిస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.వైసిపి పటిష్టత కోసం సర్వం త్యాగం చేసిన దర్బార్ కుటుంబం ప్రస్తుతం కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతోంది .తల్లిదండ్రులు ఇద్దరు వృద్ధులు కావడం వారికి దర్బార్ ఒక్కడే కుమారుడు కావడం తల్లిదండ్రుల వృద్ధాప్యంలో అనారోగ్యంగా ఉండడం దర్బార్ కి ఇద్దరు చిన్న పిల్లలు ఏడు సంవత్సరాలలోపు వారు ఉండడంతో కుటుంబాన్ని పోషిస్తున్న దర్బార్ అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబ పరిస్థితి కడుదయనీయంగా మారింది.వైసిపి వీరాభిమాని దర్బారు మృతి చెందిన విషయాన్ని తన అభిమానుల ద్వారా తెలుసుకున్న వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ తుమ్మలూరు లోని దర్బార్ స్వగృహానికి మంగళవారం సాయంత్రం వెళ్లి ఆయన భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.దర్బార్ కుటుంబ పరిస్థితి తెలుసుకొని అప్పటికప్పుడు అంత్యక్రియల ఖర్చులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈమేరకు దర్బారు తండ్రి బత్తల నాగరాజు కు ధైర్యం చెప్పి పిల్లలను దగ్గర కు తీసుకొని ఓదార్చారు.దర్బార్ కుటుంబానికి వైసీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు .వారి పిల్లల భవిష్యత్తు కోసం తమ వంతు సహాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు.కుటుంబ సభ్యులంతా అధైర్య పడకుండా ఉండాలన్నారు. ఆయనతోపాటు రామ్మోహన్ రెడ్డి ఇంద్రారెడ్డి ,జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి, పద్మనాథరెడ్డి ,హరి, వెంకటసుబ్బయ్య ,పవన్, ఇంద్రసేనారెడ్డి , పెద్ద పుల్లారెడ్డి ,రవీంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

# శక్తి యాప్ ద్వారా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** మహిళల భద్రత మరియు రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లాలో మహిళలు, ప్రజలకు అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లతో కూడిన పోస్టర్లను జిల్లా ఎస్పీ స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మురళి మాట్లాడుతూ 'శక్తి' బృందాలు, ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 2025 సంవత్సరంలో మేము అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### శక్తి' బృందాల ద్వారా విస్తృత అవగాహన

మహిళలు మరియు విద్యార్థినులకు చట్టాలు మరియు ఆత్మరక్షణపై అవగాహన కల్పించడానికి 'శక్తి' బృందాలు మార్చి 22, నుండి నవంబర్ 24, వరకు విస్తృతంగా పనిచేశాయి:

లిఅవగాహన కార్యక్రమాలు:

జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,110 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, వీటిలో 96,852 మంది పాల్గొన్నారు.

ఆత్మరక్షణ శిక్షణ: విద్యార్థినులలో మనోధైర్యాన్ని నింపడానికి 157 సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నిర్వహించాము, దీని ద్వారా 13,306 మంది విద్యార్థినులు లబ్ధి పొందారు.

### కౌన్సెలింగ్ మరియు సమస్యల పరిష్కారం:

కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి కడప మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము: ఫిర్యాదుల పరిష్కారం: 2025లో (నవంబర్ 25 వరకు) 686 జనరల్ పిటిషన్లు రాగా, కౌన్సెలింగ్ ద్వారా 518 కేసులను రాజీ కుదిర్చాము. కౌన్సెలింగ్ సెషన్లు: ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 935 కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఉమెన్ హెల్ప్ డెస్క్: ఏప్రిల్ నుండి అక్టోబర్ 2025 మధ్యకాలంలో, జిల్లాలోని ఉమెన్ హెల్ప్ డెస్క్‌లకు 2,083 ఫిర్యాదులు వచ్చాయి. ప్రేమ వివాహ సంబంధిత సమస్యలు: మేజర్ల నుండి ప్రేమ మరియు వివాహ సమస్యలకు సంబంధించి 124 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి.

### 3. సాంకేతిక భద్రత - శక్తి యాప్:

ప్రతి మహిళ తమ ఫోన్‌లో 'శక్తి' యాప్‌ను కలిగి ఉండటం అత్యవసరం.

రిజిస్ట్రేషన్లు: ఇప్పటివరకు జిల్లాలో 25,494 మంది యాప్‌లో రిజిస్టర్ అయ్యారు.

స్పందన: 2025లో కంట్రోల్ రూమ్ ద్వారా 6,623 అలర్ట్స్/కాల్స్ (టెస్ట్ కాల్స్‌తో కలిపి) పర్యవేక్షించబడ్డాయి మరియు 166 అత్యవసర కాల్స్‌కు తక్షణ సహాయం అందించాము. మహిళలకు పోలీసుల భద్రతా సూచనలు: శక్తి యాప్ ప్రతి మహిళ మరియు విద్యార్థిని తప్పనిసరిగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆపద సమయంలో ఇది మీ లొకేషన్‌ను నేరుగా పోలీసులకు పంపుతుంది. సైబర్ జాగ్రత్తలు: సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారాన్ని పంచుకోవద్దు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడకుండా ఫిర్యాదు చేయండి. ప్రయాణ భద్రత: రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు, మీ లైవ్ లొకేషన్‌ను కుటుంబ సభ్యులతో షేర్ చేయండి. నిర్భయంగా ఫిర్యాదు చేయండి: ఈవ్ టీజింగ్, వేధింపులు లేదా గృహ హింస ఎదురైతే, వెంటనే దగ్గర్లోని ఉమెన్ హెల్ప్ డెస్క్ లేదా శక్తి బృందాన్ని సంప్రదించండి. అత్యవసర నంబర్లు:

డయల్: 100 / 112

సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930

మహిళా భద్రత మా బాధ్యత. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని డి.ఎస్.పి మురళి నాయక్ కోరారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవము

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలోని వేముల కొత్తపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి కొత్తపల్లె గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి విచ్చేయడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, అర్చకులు గడియారం కిరణ్ కుమార్ శర్మ చే స్వాగతం పలికారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రాత :కాల పూజలు, మహా స్నపనం, ఆవాహిత దేవత హోమాలు, చండీ,రుద్ర, లక్ష్మీనారాయణ హోమాలు, నివేదన,మంగళహారతి, చండీ,రుద్ర,లక్ష్మీనారాయణ హోమాలు,నివేదన,మంగళహారతి నిర్వహించడం జరిగింది. ఉదయం 10 గంటల నుండి కోలాటం, మధ్యాహ్నం 2 గంటల నుండి బృందావనం, 2:30 గంటలకు మేరవని తోపాటు ప్రదోషకాల పూజలు,విగ్రహాలకు శయ్యా దివాసం, ధ్యాన దివాసం,పుష్పదివాసం, స్వస్తి,మంగళహారతి, అన్నదానం కార్యక్రమలు మొదలగునవి నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి, మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము),మాజీ పిసిబి డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీఎంపీటీసీ చందా మల్ రెడ్డి, ఎంపీటీసీ చందా లీలావతి,సర్పంచులు శ్రీనివాసులు, కొప్పల గంగరాజు, బండలకొండ రెడ్డి, పోరెడ్డి రాఘవరెడ్డి, వేమ నారాయణరెడ్డి, పో రెడ్డి సుబ్బారెడ్డి, పేర్ల రామసుబ్బారెడ్డి, చందా రమేష్ రెడ్డి,కొవ్వూరు గంగాధర, య ద్ర గొర్ల చలపతి, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గట్టి బందోబస్తును ఏర్పాటు చేసిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ చంద్రశేఖర్, రాజేంద్ర,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ క్యాటగిరి పరుగు పందెంలో స్వర్ణ పథకాన్ని సాధించిన శివమల్లి

## తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలో బంగారు పతకం సాధించిన కడప అమ్మాయి




పులివెందుల అర్బన్**కదిలించే వార్త/ నవంబర్ 25:**తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలొ ఛాంపియన్ షిప్ లో కడప అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించింది హైదరాబాదులో జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లొ కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దికుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్ప శివమల్లి ఓపెన్ క్యాటగిరి ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ గెలుచుకుంది తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరి ఛాంపియన్ షిప్ లొ పెద్ద సోమప్ప శివమల్లి చూపిన అసమాన ప్రతిభ పై పులివెందులోని ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఓపెన్ క్యాటగిరి ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పథకాన్ని సాధించి కడప జిల్లా ప్రతిష్టను తెలుగు రాష్ట్రాల వేదికపై చాటి చెప్పిన పెద్ద సోమప్ప శివమల్లి కి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం పెద్ద సోమప్ప శివమల్లి మాట్లాడుతూ స్వర్ణపతకం సాధించినందుకు చాలా సంతోషంగా ఉన్నానని నా తల్లిదండ్రులు కూడా చాలా సంతోషంగా గర్వంగా ఉన్నారు అని అన్నారు.

# తొండూరులో ఆధార్ కేంద్రంలేక ప్రజల అవస్థలు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 25:** మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. చిన్నారులకు కొత్తగా ఆధార్‌కార్డు దరఖాస్తు చేయాలన్నా,కొత్తగా పెళ్లి చేసుకుని వచ్చిన వారి చిరునామా మార్పుతో పాటు,ఆధార్‌కార్డులో తప్పొప్పుల సవరణకు పట్టణ కేంద్రానికి,ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తీరా అక్కడకి వెళ్లాక ఇంటర్నెట్,ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని,అక్కడ ప్రజల రద్దీ నెలకొంటుందని ప్రజలు వాపోతున్నారు. గతంలో మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఉండేది. ప్రస్తుతం ఆధార్ కేంద్రం ఇనగలూరు సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని గత రెండు నెలల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి మండల వాసులకు ఆధార్ సేవలు దూరమయ్యాయి. అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని తొండూరు సచివాలయంలోనే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# సీసీ రోడ్ నిర్మాణం కొరకు భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ



పెనుగొండ **కదిలించే వార్త/ నవంబర్ 25:** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గుమ్మయ్యగారి పల్లి గ్రామంలో 13 లక్షలు మరియు పట్టణంలోని వినాయక నగర్ నందు 10 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులు, అధికారులతో కలసి సీసీ రోడ్ నిర్మాణం కొరకు భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ

# భూమనపై కూటమి కక్ష సాధింపు...పరాకాష్ట !

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆరే అజయ్ కుమార్



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 25:** నవభారత్,తిరుపతి ప్రతినిధి నవంబర్ 25 : వైసీపీ సీనియర్ నాయకులు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పై కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు పరాకాష్టకు చేరింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి సీఐడీ విచారణకు రావాలని భూమనకు దర్యాప్తు అధికారి నోటీసు ఇవ్వడమే నిదర్శనమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారని వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆరె అజయ్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు . కూటమి పాలనలో కలియుగ దైవం శ్రీవారికి జరుగుతున్న అపచారం గురించి భూమన కరుణాకరరెడ్డి లోకానికి చాటి చెప్పడాన్ని కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందన్నారు . ఇప్పటికే రెండు దఫాలు తిరుపతి పోలీసులు అకారణంగా, అన్యాయంగా విచారించిన సంగతి ప్రజానీకానికి తెలిసిందే. ఈ పరంపరలో ఇవాళ పరకామణి చోరీ కేసులో విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం చంద్రబాబు ప్రభుత్వ కక్ష సాధింపునకు పరాకాష్టగా తటస్థులు, మేధావులు, విద్యావంతులు...ఇలా అన్ని వర్గాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. భూమన కు ఇచ్చిన నోటీసులో... పరకామణి చోరీకి సంబంధించి రాజీ వ్యవహారానికి సంబంధించి బోర్డు సమావేశంలో పాల్గొన్న కారణంగా, విచారణకు రావాలని పేర్కొన్నారు. ఒకవేళ అదే కారణమని సీఐడీ అధికారులు భావిస్తుంటే, భూమన కరుణాకరరెడ్డి హాజరైన టీటీడీ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న సభ్యుల్లో కొందరు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. మరి వాళ్లకు నోటీసులు ఇవ్వకుండా, కేవలం కరుణాకరరెడ్డి కి మాత్రమే పిలవడాన్ని కక్ష సాధింపుగా కాకుండా మరో రకంగా చూడలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోందని తెలిపారు. పరకామణి చోరీ కేసు విచారణను భూమనతో పాటు వైసీపీ నాయకుల వేధింపులకు వాడుకోవడాన్ని పౌర సమాజం అంగీకరించదనే వాస్తవాన్ని గుర్తించుకోవాలి. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజకీయ ప్రత్యర్థుల వేధింపులకు పోలీస్ యంత్రాంగాన్ని వాడుకోవడం సిగ్గుచేటు గా ఉందాని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మీసేవ సూర్యకుమార్ కు గౌరవ డాక్టరేట్




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 25:** శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడివీధిలో మీసేవ నిర్వాహకులు సూర్యకుమార్ కు అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్, అమెరికన్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. విశాఖలోని పార్క్ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయనకు ఈ డాక్టరేట్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొతిమా మధుకృష్ణన్, అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ జాకబ్ , అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ అధ్యక్షుడు ముజీబ్, విశాఖపట్నం 3వ పట్టణ పోలీసు స్టేషను ఎస్ఐ షరీఫ్ హాజరయ్యారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సూర్యకుమార్ ను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

# కమ్యూనికేషన్ వ్యక్తిత్వ వికాసం,లలో యువతకు అవకాశం




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 25:** జె సి ఐ నాయకులు వెల్లడి అంతర్జాతీయ జూనియర్ క్యాంపర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 దేశాలకు పైగా ఉన్న యువతకు నాయకత్వ వికాసం కమ్యూనికేషన్ వ్యక్తిత్వ అభివృద్ధి తదితర అంశాలను అందించే దిశగా యువ నాయకులను తయారు చేసే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని ఏసీఐ అధ్యక్షురాలు జయలక్ష్మి తెలియజేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం ఉదయించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందులో భాగంగానే తిరుపతి ఏసీఐ కొత్త బాడీని ఎన్నుకున్నట్లు ఆమె తెలియజేశారు నూతన అధ్యక్షురాలుగా ఎం జయలక్ష్మి తేజ కార్యదర్శి దొరస్వామి రాజు కోశాధికారిగా టి ఉమా మహేశ్వరులు ఆమె తెలిపారు. నూతన సంవత్సరంలో పారదర్శకత బలమైన టీం వర్క్ వినూత్న ఆలోచనలు మహిళా యువతి సాధికారత సమాజానికి ఉపయోగపడే ప్రభావతమైన ప్రాజెక్టులను ప్రాధాన్యమిస్తూ పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన భార్యకి బుధవారం తిరుపతిలోని చక్రి హెటల్ నందు పరిచయ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం వైట్ క్యాన్సిలర్ ఆచార్య ఉమగారు విచ్చేస్తున్నారని ఆమె తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో జె సి ఐ నాయకులు పాల్గొన్నారు

# మంత్రి పయ్యావుల కేశవ్ నీ కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 25:** సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నీ కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప

# మహిళల పై హింస నిర్మూలన అనే అంశం పై అవగాహన కార్యక్రమం

## జూనియర్ సివిల్ జడ్జి ఎస్. మధుసూధన్ రావు



కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 25:** కమలాపురం బాలికల గురుకుల పాఠశాల నందుమహిళల పై హింస నిర్మూలన అనే అంశంపై మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ, కమలాపురం వారి ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హాజరైన జూనియర్ సివిల్ జడ్జి ఎస్. మధుసూధన్ రావు మహిళల హక్కులు, గౌరవం, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై ప్రత్యేకంగా వివరించారు.కార్యక్రమంలో భాగంగా, మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గృహహింస, లైంగిక దాడులు, వేధింపులు, బాల్యవివాహాలు, సైబర్ హింస వంటి అనేక రకాల హింస మహిళల ఎదుగుదలకు అడ్డంకులని వారు అన్నారు. అలాగే "స్త్రీ ఏ వయస్సులో ఉన్నా, ఏ రూపంలో ఉన్నా, ఆమెలో తల్లితనం సహజంగా నిండి ఉంటుంది అని, ప్రతి ఒక్కరూ స్త్రీలో అమ్మని చూసుకోవాలని, మహిళల ప్రేమ, త్యాగం, సహనం ఇవే సమాజాన్ని నిలబెట్టే నిజమైన శక్తులు అని అన్నారు.అలాగే, కుటుంబ వ్యవస్థలో మహిళలు పోషించే పాత్ర అత్యంత కీలకమైందని, మహిళల చైతన్యం పెరిగితే కుటుంబం, సమాజం రెండూ మారుతాయని జడ్జి పేర్కొన్నారు.మహిళల భద్రత కోసం దేశంలో అనేక ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, ఇవి ప్రతి మహిళకు తెలుసుకోవడం అవసరమని, వాటిని ఇతర మహిళలకు కూడా తెలియజేయాలని ఆయన సూచించారు. హక్కులపై అవగాహన ఉన్నప్పుడే మహిళలు ధైర్యంగా ముందుకు రాగలరని చెప్పారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు తమ విధుల్లో ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలను, పాఠశాలల్లో బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులను జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల అభిప్రాయాలకు స్పందిస్తూ జడ్జి మన కళ్ల ముందే జరిగే తప్పులను చూసీ చూడనట్టు వదిలేయడం సమాజానికి మంచిది కాదు అని, అన్యాయం ఎక్కడ జరిగినా దాన్ని అడ్డుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని, ఎటువంటి పరిస్థితులు వచ్చినా ధైర్యంగా ముందుకు రావాలి అని అన్నారు. అలాగే, ఇలాంటి సందర్భాల్లో కోర్టు ప్రజలకు తోడుగా నిలుస్తుంది అని, న్యాయం కోసం ముందుకు వచ్చే ప్రతి బాధితుడికి, ప్రతి మహిళకు న్యాయవ్యవస్థ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు.మహిళలు ధైర్యంగా ముందుకు వస్తే కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం మొత్తం మారుతుందని, మహిళల పాత్ర%–%విలువలు సమాజ అభివృద్ధికి పునాది కాగలవని జడ్జి ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల ఎస్. మహేశ్వర రెడ్డి, సి. గురువయ్య, బి. ఉదయ్ కిరణ్, ఆర్. మహేశ్వర రెడ్డి, కె. నరసింహ రెడ్డి, కోర్టు సిబ్బంది, కమలాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి అర్బన్ నియోజకవర్గ సమస్యలు

## సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రొటెక్షన్ కాల్స్ నిర్మాణం ఇతర అభివృద్ధి పనులపై వినతి

## మంత్రులు నిమ్మల, గొట్టిపాటి రవికుమార్ లను కలిసిన దగ్గుపాటి

## ప్రభుత్వాసుపత్రి సమస్యలు పరిష్కరించాలని డిఎంఈకి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 25:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని



ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే దగ్గుపాటి చంద్రబాబు గారిని ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం గురించి చర్చించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేశారని.. ప్రజల ఇబ్బంది దృష్ట్యా వీటికి వెంటనే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల గురించి కూడా సీఎం ఆరా తీశారు. నూతన కమిటీల ఏర్పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు వంటి వాటి గురించి చర్చించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్ లను కూడా ప్రత్యేకంగా కలిశారు. విజయవాడలో మంత్రి నిమ్మలను కలిసి.. నడిమి వంక మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నడిమి వంక, మరువ వంకకు నిధులు కేటాయించాలని కోరారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన నివేదికలు కూడా ఇచ్చినట్లు చెప్పారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యల గురించి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విన్నవించారు. ఇరువురు మంత్రులు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను డి.ఎం.ఈ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రఘునందన్ ని కలిశారు. ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో 2000 మందికి పైగా ఓపి, 1200 కు పైగా ఐపి పేషెంట్లు ఉన్నారని.. కానీ 560 బెడ్లకు మాత్రమే బడ్జెట్ వస్తోందని వివరించారు బెడ్ల సంఖ్యను పెంచి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్ల సమస్యలు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్మికులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని.. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిఎంఈ దృష్టికి తీసుకెళ్లారు. డీఎంఈ కూడా దీనిపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# లేబర్ కోడ్ ల రద్దు

## మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం జరుగుతున్న ఆందోళనలకు సిపిఐ సంపూర్ణ మద్దతు పి మురళి

తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 25:** దేశవ్యాప్తంగా 26 న జరుగుతున్న కలెక్టర్ కార్యాలయాల ధర్నా విజయవంతం చేయండి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు కిషాన్ సంయుక్త మోర్చా జాతీయ పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 పార్లమెంటులో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్ ల ను అమలు పరచకుండా దేశంలో ఎన్నికలు ఉన్నాయని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భయపడిన బిజెపి ఎన్నికల అయ్యేంతవరకు ఓపిక పట్టి బీహార్ ఎన్నికల తరువాత 2025 నవంబర్ 21వ తేదీన నేటి నుండి లేబర్ కోడ్ లు అమలులోకి వస్తాయని ఆర్డినెన్స్ విడుదల చేయడం చాలా దుర్మార్గమని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం సాగించిన పోరాటానికి తలొగ్గి రైతాంగానికి క్షమాపణ చెప్పి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానాన్ని విస్మరించి నల్ల చట్టాలను దొంగ దారిన అమలు చేస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్న నరేంద్ర మోడీ అధికార అహంకారాన్ని దించేందుకు సాగిస్తున్న పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని 26వ తేదీన కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని సమీకరించి విజయవంతం




చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం జరిగిందని ఈ లేబర్ కోడ్ లు అమలు వల్ల కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతారని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం తీసుకువచ్చిన చట్టాలు ఇవి అని ఆయన అన్నారు అలాగే రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అసెంబ్లీలో ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలు పైగా పని చేయించుకోవచ్చని అలాగే మహిళలు రాత్రిపూట పని చేయాలని చేసిన తీర్మానం కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం చేస్తుందని కార్మికుల పని గంటలు పెంచాలని ఆలోచన చంద్రబాబుకు రావడం జరిగిందని అయితే 10 గంటల పెంపుతో పాటు కనీస వేతనాలు పెంచాలని వారి సౌకర్యాలు పెంచాలని వారి ఉద్యోగ భద్రత పెంచాలని వారిపై రాజకీయ వేధింపులు ఆపాలని వారికి రక్షణ కల్పించే చట్టాలు చేయాలి అని చంద్రబాబుకు గుర్తు రాకపోవడం కార్మిక వర్గానికి చేస్తున్న తీరని ద్రోహం అని ఆయన అన్నారు కార్మిక వర్గం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశికరణ ఆపాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరించాలని పోరాటాలు చేస్తుంటే వాటిని పెడచెవిన పెట్టి లేబర్ కోడ్ లు తీసుకువచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును తొలగించి పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా నరేంద్ర మోడీ ప్రయత్నాలు సాగిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా యావత్తు దేశ కార్మిక వర్గం ప్రజానీకం రైతాంగం పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకోవాలని అందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రత్యక్ష పోరాటాలలో పాల్గొంటుంది అని ఆయన అన్నారు

# సెంట్రల్ యూనివర్సిటీ విసితో వివిధ సమస్యలపై సమావేశమైన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

బుక్కరాయసముద్రం, **కదిలించే వార్త/ నవంబర్ 25:** బుక్కరాయసముద్రం మండలంలోని సెంట్రల్ యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ముందుగా యూనివర్సిటీలో ఎంపీ మొక్కను నాటారు. అనంతరం యూనివర్సిటీలోనే వివిధ సమస్యల పైన వైస్ ఛాన్స్ లర్ ఎస్ఏ.కోరితో చర్చించి, విద్యార్థులకు మంచి విద్యను పెంచడానికి, నేటి యువతకు కావలసినటువంటి అన్ని రకాల స్కిల్స్ ను పెంచే కొత్త కోర్సును ఏర్పాటు చేయాలని ఎంపీ తెలియజేశారు. యూనివర్సిటీ కి సంబంధించినటువంటి అన్ని రకాల డెవలప్మెంట్ కి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందిస్తాయన్నారు. నేటి %ూ×% టెక్నాలజీతో ఆధునిక కోర్సులను పునరుద్ధరించాలని, విద్యార్థులకు మంచి విద్యతోపాటు, భవిష్యత్తులో వృత్తిపరమైనటువంటి నైపుణ్యాలను తీర్చిదిద్దాలని, అనంతపురం జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీకి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విసి యూనివర్సిటీ కి సంబంధించినటువంటి యాక్టివిటీస్ ని వివరంగా ఈ సమావేశంలో తెలియజేశారు. ఇంకా ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటివి కొన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు.



**అవి:**

1. యూనివర్సిటీ కాంపౌండ్ వాల్ కొంత పూర్తయినదని, మిగతాది కూడా పూర్తి చేయించాలని కోరారు.
2. యూనివర్సిటీ డ్రింకింగ్ వాటర్ సప్లై కి సంబంధించినటువంటి మరిన్ని పనులు పూర్తి చేయాలన్నారు.
3. యూనివర్సిటీ పరిధిలోనే జంతులూరు టు కొర్రపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయించాలన్నారు.
4. 24 ఎకరాల స్థలమును ఏర్పాటు కృషి చేయాలని, విద్యార్థులకు ఏటీఎం ఏర్పాటు చేయాలన్నారు.
5. ఎంపీ నిధుల ద్వారా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు.



యూనివర్సిటీ విద్యార్థులకు మంచి భద్రతతో పాటు, మంచి ఆహారాన్ని అందించాలని విసికి మరియు సిబ్బందికి ఎంపీ తెలియజేశారు. యూనివర్సిటీకి సంబంధించినటువంటి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, యూనివర్సిటీ మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీకి సంబంధించినటువంటి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిగారిపల్లి గ్రామస్తుల దీర్ఘకాల కోరిక నెరవేర్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

## కదిరిసిరిగారిపల్లి బస్సు సర్వీసు అధికారిక ప్రారంభం.



ముదిగుబ్బ, **కదిలించే వార్త/ నవంబర్ 25:** సిరిగారిపల్లి గ్రామ ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న ప్రజా రవాణా సౌకర్యం నేడు సాకారమైంది. కదిరి%–%సిరిగారిపల్లి మధ్య బస్సు సర్వీసును మంగళవారం ఉదయం అధికారికంగా ప్రారంభించారు. రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఇది ఎంతో ఆనందాన్ని కలిగించింది. కొద్ది రోజుల క్రితం రాకపోకల సమస్యలను సిరిగారిపల్లి గ్రామ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తెలియజేయగా, మంత్రి వెంటనే స్పందించి కదిరి ఆర్టీసీ డిపో అధికారులతో చర్చించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఆయన చురుకైన చర్యల ఫలితంగా మంగళవారం నుంచి ఈ కీలక బస్సు సర్వీసు ప్రారంభమైంది. ఈ బస్సు సర్వీసు మొదలవడం వల్ల, విద్యార్థులకు విద్యాసంస్థలకు వెళ్లడం సులభం, ఉద్యోగులకు ప్రతిరోజూ ప్రయాణంలో ఉపశమనం, వృద్ధులకు, మహిళలకు రాకపోకలలో భద్రత, సౌలభ్యం, గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని స్థానికులు తెలిపారు. బస్సు మొదటిసారి ఊరిలోకి రాగానే గ్రామ ప్రజలు ఆనందంతో బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. గ్రామ ప్రజల దీర్ఘకాల కలను నెరవేర్చినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఈ కార్యక్రమంలో హాజరైన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# యాదాల పిచ్చమ్మ ట్రస్ట్ కు సంబంధించిన స్థలం కబ్జా గురించి దమ్ముంటే నిరూపించండి

## టిడిపి నాయకులు బాలకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** ‘డప పాత బస్టాండ్ లో యాదాల పిచ్చమ్మ ట్రస్ట్ కు సంబంధించిన స్థలం కబ్జా గురించి వైసీపీ నాయకులు మంగళవారం ధర్నా చేయడం సిగ్గుచేటని టిడిపి నాయకులు బాలకృష్ణారెడ్డి సుబ్బారెడ్డి లు అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవదాయ శాఖ అనుమతులతోఈ స్థలం కోసం పేపర్లలో ప్రకటనలు ఇచ్చారు. ఆన్లైన్లో వేలం పాల్గొన విధంగా అవకాశం కల్పించారు. ఎక్కడి నుంచి అయినా సరే వేలంలో పాల్గొనే సౌకర్యం కల్పించారు. అందులో నిబంధనలకు అనుగుణంగానే వేలం పాటలో పాల్గొని ఎక్కువ దరకు స్థలాన్ని దక్కించుకుని, అనుమతి కోసము 12 లక్షల 14 వేల రూపాయలు కార్పొరేషన్ చెల్లించామన్నారు. నెలకు బాడుగ లక్ష 15000 చెల్లించాలి ఐదు లక్షలు అడ్వాన్స్ ఇచ్చాము. 30 లక్షలకు బ్యాంకు షూరిటీ ఇచ్చాం దీనిపైన కొంతమంది కోర్టుకు వెళ్లారు. కోర్ట్ ఆర్డర్ కూడా మాకు అనుకూలంగా వచ్చిందన్నారు. ఇదే టెండరు మీకు ఇస్తాను అన్ని అనుమతులతో మీరు రండి మీరు అభివృద్ధి చేయండి, దమ్ముంటే రాగలరా అంటూ ఆయన వైసిపి నాయకులకు ఛాలెంజ్ విసిరారు. కొంతమంది వైసిపి నాయకులు రాజకీయ పబ్బం గడపడానికి లేనిపోని రాద్ధాంతం చేస్తూ, ప్రజలలో ఉనికి కోసం పాటుపడుతున్నారు. అంతేగాని అభివృద్ధి కోసం కాదు ప్రజలందరూ గమనిస్తున్నారు. వైసిపి నాయకులు అధికారులను బెదిరించడానికి కబ్జాలకు లంచగొండితనానికి అలవాటు పడ్డవారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ల సూర్యనారాయణ, కిషోర్, రాజా శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

## టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్



కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవిరెడ్డి ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా కడప నగరంలోని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవిరెడ్డి పైన వైసిపి నగర అధ్యక్షుడు అంజాద్ బాషా అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలోనే ధనార్జనే ధ్యేయంగా అవినీతి అక్రమాలకు పాల్పడి, భూకబ్జాలు, దౌర్జన్యాలకు తెరలేపి దోచుకొని దాచుకొని మీరు మా గురించి మా ఎమ్మెల్యే గురించి మాట్లాడతారా...? యువత భవిష్యత్తుని సర్వనాశనం చేస్తూ యదేచ్ఛగా డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా సరఫరా చేసి యువత జీవితాలతో చెలగాటమాడింది మీరు కాదా...? సిఎం రిలీఫ్ ఫండ్ వస్తే దానిలో 30 శాతం కమిషన్స్, కార్పొరేషన్ లో వర్క్ లలో కమిషన్, ఇసుక, గ్రావుల్లో కమిషన్, లేఅవుట్ అప్రూవల్ లో కమిషన్ లతో కడప ప్రజానీకాన్న ఇబ్బందులు పెట్టి ప్రజాధనాన్ని దోచుకుంది మీరు కాదా...? మీ అక్రమాలకు అవినీతికి పరాకాష్టగా మీ అధినేత జగన్మోహరెడ్డి ఎన్నికల సమయంలో నన్ను చూసి ఓటు వేయమని అడిగింది మరిచారా.... కడప నగరంలో ఇల్లీగల్ యాక్టివిటీస్ (డ్రగ్స్ గంజాయి) వాటికి అడ్డుకట్ట వేసి, అవినీతి అక్రమాలకు చోటు లేకుండా సుపరిపాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక వైసిపి పేటీఎం బ్యాచ్ ఎమ్మెల్యే పై అవాకులు చవాకులు పేల్చడం సిగ్గుచేటన్నారు. కడపలో వైసిపి నాయకుల ప్రెస్ స్టేషన్ చూస్తుంటే అధికారం కోల్పోవడంతో అక్రమ సంపాదన లేకపోవడంతో మతిభ్రమించి ఆకలి కేకలు వేస్తూ టిడిపి పార్టీ పై నిందారోపణలు చేస్తే సహించబోమన్నారు. ఉనికి కోసం ప్రభుత్వం పైన గాని, ఎమ్మెల్యే పైన గాని లేనిపోని నిందారోపణలు చేస్తూ ఏక వచనంతో సంబోధిస్తూ వాగుతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చిన్న బాబు, కొమ్మలపాటి చక్రి, బిల్లా నవీన్, భరత్, అమృత్ పాల్గొన్నారు.

# దేవగుడి చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలి.

## దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** రాయలసీమ నేపథ్యంలో ప్రజలను ఆకట్టుకునేలా తీసిన దేవగుడి చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి ఘన విజయాన్ని చేకూర్చాలని చిత్ర దర్శక, నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి, కథా నాయక,నాయికలు అభినవ్ సౌర్య, అనుశ్రీలు కోరారు. మంగళవారం కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి కడపజిల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన బెల్లం రామకృష్ణారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారన్నారు. ఎర్రగుంట్ల సమీపంలోని ఆర్టీపీపీలో ప్రాజెక్టు చీఫ్‌గా పనిచేసిన రామకృష్ణారెడ్డి సుమారు ఎనిమిది సంవత్సరాలపాటు ఇక్కడి పరిస్థితులు అధ్యయనం చేసి సినిమాను తీశారన్నారు. రాయలసీమ నేపథ్యంలో దేవగుడి కటెంట్‌ను తీసుకుని ఇద్దరు స్నేహితుల మధ్య ఎమోషన్ డ్రామాగా సినిమా సాగుతుందన్నారు. డిసెంబరు 19న అభిమానుల మధ్యకు రాబోతున్న ఈ సినిమాలో హైదరాబాదుకు చెందిన అభినవ్ సౌర్య హీరోగా, బీమవరంకు చెందిన అనుశ్రీ హీరోయిన్‌గా పనిచేశారన్నారు. కొత్తగా సినీ రంగంలో అడుగుపెట్టిన వారికి ఆశీస్సులు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ సినిమాను చూసి ఆశీర్వదించి మరిన్ని ఉత్తమ చిత్రాలు వచ్చేందుకు తోడ్పాటు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి డిగ్రీ కళాశాల యాజమాన్యం, దేవగుడి యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం డిక్లరేషన్

## భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం వెంటనే ప్రకటించాలి ప్రధానమంత్రి కి లేఖ

## జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం డిక్లరేషన్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం వెంటనే ప్రకటించాలని ప్రధానమంత్రి కి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి వినతి పత్రం లేఖ పంపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప కర్నూలు చిత్తూరు అనంతపురం నెల్లూరు ప్రకాశం రాయచూరు బళ్లారి కోలార్ చిత్రదుర్గ క్రిష్ణగిరి వేలూరు 12 జిల్లాలు కలిపి ప్రత్యేక రాయలసీమ ఏర్పాటును భారతీయ జనతా పార్టీ కాకినాడలో నిర్వహించిన సభలో చేసిన తీర్మానములోని ప్రతిపాదనలను ఈరోజు మరచిపోయారన్నారు. చిన్న రాష్ట్రాలకు కల్పించిన కల్పించాల్సిని హెరీదా అవసరాన్ని ఎందుకు దాటవేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే సమయములో భారతీయ జనతా పార్టీ నేతలు ఏమి మాట్లాడారో గుర్తు చేసుకోవలసినదిగా కోరుతున్నాను. అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు విస్మరించారో ఆలోచించగలరు. రాజకీయాల్లో యిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. చత్తీస్ ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ ఉత్తరాఖండ్, హర్యానా, గోవా, మిజోరాం, త్రిపురలను రాష్ట్రాలుగా ఏర్పాటు చేసిన విధంగానే పైన తెలిపిన 12 జిల్లాలతో కలిపి రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం ప్రైవేటు బిల్లు పెట్టి ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం యివ్వవచ్చు కదాన్నారు? ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర సమితి డిమాండ్లు 1951వ సం.ఎలో ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పటికి రాయలసీమ జిల్లాలన పునరేకీకరణ చేస్తూ ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రత్యేక రాయలసీమ రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలి. రాయలసీమలోని తిరుమల-తిరుపతి, శ్రీశైలము తదితర పుణ్యక్షేత్రాల నుండి వచ్చే ఆదాయమంతా రాయలసీమకు చెందిన హిందూ సనాతన ఆలయాల అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టే విధంగా ప్రత్యేకమైన జి.ఓ.ను జారీ చేసి రాయలసీమ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి.రా యలసీమలో మైనింగ్, గ్రానైట్, యిసుక, ఎర్రచందనం, ఐరన్ ఓర్ తదితర ఖనిజ సంపదతో పాటు సహాజవనరుల ద్వారా వచ్చే ఆదాయన్నంతా రాయలసీమ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి. పై సహాజ వనరుల ద్వారా వచ్చే ఆదాయన్నంతా రాయలసీమ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి. పై సహాజ వనరుల ద్వారా సంవత్సరానికి దాదాపు 50 వేలకోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. కాబట్టి యీ సంపద ప్రక్క రాష్ట్రాలకు తరలించే ప్రయత్నాలను నిలుపుదల చేయాలి. యీ సంపదంతా రాయలసీమ సోత్తే. రాయలసీమ ప్రాంతంలో అన్ని పరిశ్రమలలో ఉన్నటువంటి ఉద్యోగాలలో 80% యీ ప్రాంత ప్రజలకు, మిగిలిన 20శాతం యితర ప్రాంతాల వారికి కేటాయించాలి. రాయలసీమ ప్రాంతంలో తయారవుతున్న సిమెంట్ బస్తా 1కి రూ.150/-లకే యీ ప్రాంత ప్రజలకు విక్రయించాలి. రాయలసీమ ప్రాంతంలో హై కోర్టు ఏర్పాటు చేయాలి. రాయలసీమ ప్రాంతంలోని గుంతకల్ రైల్వే డివిజన్ను రైల్వే జోన్ గా మార్పు చేయాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో అర్థాంతరంగా నిలచిపోయిన బ్రహ్మణీ స్టీల్ ప్లాంట్ను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి. రాయలసీమ ప్రాంతంలో వర్షపాతం సరిగాలేక తరచూ కరువు కాటకాలకు, గురవుతున్న ప్రాంతం. కనుక రాయలసీమ ప్రాంతంలో భారీ నీటి ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు, విశ్వ విద్యాలయాలు, వైద్య కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి.రాయలసీమ ప్రాంత ప్రజలు కరువు కాటకాల వలన బ్రతుకుదెరువు లేక యితర దేశాలకు, రాష్ట్రాలకు వలసపోతున్నారు. మాకు ప్రత్యేక రాయలసీమ ఏర్పాటు చేస్తే మేము మా రాయలసీను బంగారు రతనాల సీమగా మార్చుకుంటామని తెలియజేస్తున్నామన్నారు. రాయలసీమ ముద్దుబిడ్డలందరూ ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుకు మద్దతివ్వండి. అందరూ ఐకమత్యంతో కలిసిరండి? ప్రత్యేక రామలసీమను సాధించుకుందామాన్నారు.

# ఏఎఫ్ఎస్ ఇండియా జాతీయ మీట్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కడప మెరిసింది

## ప్రిన్సిపల్ అమిత్ సింగ్




కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** కర్ణాటక లోని హుమ్నాబాద్‌లోని మాణిక్ నగర్‌లోని ది మాణిక్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన 7వ ఏఎఫ్ఎస్ ఇండియా సభ్య పాఠశాలల జాతీయ మీట్‌లో కడపలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మెరిసింది అని ప్రిన్సిపల్ అమిత్ సింగ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం సంస్కృతిని వారధి చేయడం భవిష్యత్తును నిర్మించడం అనే అంశంపై భారతదేశం అంతటా 69 పాఠశాలలను ఒకచోట చేర్చి గ్రామీణ మార్పు కోసం యువత” అనే అంశం పై 69 పాఠశాలలతో పోటీపడి, ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప 2వ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. రెండవ స్థానం దక్కడం పట్ల మేము సంతోషిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేసిన ఆర్ట్ టీచర్ మల్లయ్య, ఏఎఫ్ఎస్ కోఆర్డినేటర్ సయ్యద్ జకారియాలకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.మా ప్రతిభావంతులైన విద్యార్థులు సి.కృతిక్ రెడ్డి, పి. ఫాల్గుణ తేజ, ఐ. అశోక్ కుమార్ రెడ్డి, షేక్. షోయబ్ హుస్సేన్ కృషి ఈ అద్భుతమైన విజయం లో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విజయంలో కీలక పాత్ర పోషించారన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు

## ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య



కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** రాయలసీమ వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలు కడప,కర్నూల్ ,అనంతపురం,చిత్తూరు జిల్లాలలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా షాపింగ్ కాంప్లెక్స్ లలో అపార్ట్మెంట్లలో జననివాస స్థలాలలో ఎటువంటి పార్కింగ్ ప్లేస్ కానీ విద్యార్థులకు సరిపడు వాష్రూమ్స్ కానీ మానసికంగా శారీరక శ్రమ కోసం గేమ్స్ వ్యాయామం వాటి కోసం ఎటువంటి ప్లేగ్రౌండ్ లేకుండా విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా విద్యార్థులను మానసికంగా ఐఐటి, నీట్, జేఈఈ మెయిన్స్ అని విద్యార్థులను గోడలకే పరిమితం చేస్తూ ప్రైవేవీ కల్పించకుండా విద్యార్థులను రోగులుగా తయారు చేస్తున్నారన్నారు. ఫైర్ సేఫ్టీ రూల్స్ ప్రకారం కళాశాలలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే కనీసం అంబులెన్స్ వెళ్లే దానికి కూడా చోటు లేని పరిస్థితి అవుట్ ఇన్ రహదారులు లేని భవనాలలో నడుపుతూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. మరికొన్ని కళాశాలలు ఒక చోట పర్మిషన్ తెచ్చుకుని మరొక చోట నడుపుతూ ఐఐటి, నీట్, జేఈఈ మెయిన్స్ అని పెద్ద పెద్ద బ్యానర్లు వేసుకొని లక్షల రూపాయలు విద్యార్థుల దగ్గర దండుకుంటున్నారని ఏ ఒక్క కళాశాలలో కూడా కనీసం ఇద్దరి స్టూడెంట్స్ కూడా ఐఐటి నీట్ వంటి వాటిలో సీట్లు రావడం లేదంటే కళాశాల యజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా చేసుకొని విద్యార్థులను మోసం చేస్తున్నారని వీటిని నియంత్రించాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండా రకరకాల ఫీజులు వసూలు చేస్తున్నారని వారన్నారు. పై తెలిపిన వాటన్నిటిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

## పెండింగ్లో వున్న ఫీజులు విడుదల చేయాలి.

## పి ఎస్ యు రాష్ట్ర కమిటీ డిమాండ్




కడప **కదిలించే వార్త/ నవంబర్ 25:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ విద్యారంగ సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల యొక్క సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. కడపనగరంలోని ఆర్ ఎస్ పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ 2025-26విద్యాసంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావాస్తున్న ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్స్ ప్రక్రియ పూర్తికాలేదు. బి ఎస్ సి, జి ఎన్ ఎం నర్సింగ్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరగలేదన్నారు. దీని కారణంగా విద్యార్థుల సమయం వృధా అవుతుందని పేర్కొన్నారు. ఉన్నతవిద్యను చదవాళనుకొనే ప్రతిఒక్కరికి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వారికి షెడ్యూల్ ఇచ్చి వారిని ఆయా కాలేజీలలో చేరేవిధంగా చూడాలని అన్నారు.అలాగే పెండింగ్ లోఉన్న 6000కోట్ల ఫీజ్ రియంబర్స్మెట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ఫీజులు విడుదల చేయడంలో విద్యాశాఖ మంత్రి ప్రయివేట్ కాలేజిల యాజమాన్యం పై ద్వంద వైఖరిని ప్రధర్శించి ఫీజు రియంబర్స్మెంట్ ఆపడం సరికాదన్నారు. అలాగే ప్రభుత్వ రంగ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మేస్చార్జీలు పెంచి విడుదల చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చేయాలన్నారు. పెదవిద్యార్థులను వైద్య విద్యను దూరం చేసే మెడికల్ కాలేజిల ప్రయివేటికరణ ఆపాలని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రంలోని విద్యా వైద్య రంఘాల అధికారులతో సమీక్షా నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగా సమస్యలు పట్ల నిర్లక్ష్యం చేస్తే పి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోపి, కేశవ, హరి, రత్నపాల్, నరసింహ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు లింగవివక్ష నిర్మూలనకు నెలపాటు జాతీయ ప్రచారం ప్రారంభం

## జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్




పుట్టపర్తి,**కదిలించే వార్త/ నవంబర్ 25:** లింగవివక్ష ఆధారిత వివక్షను నిర్మూలించడం, లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నెలపాటు జాతీయ ప్రచారం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులతో కలిసి ‘జెండర్ అవేర్‌నెస్ పోస్టర్లు’ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లా వ్యాప్తంగా ఈ ప్రచారాన్ని పంచాయతీ రాజ్ శాఖ, మహిళా %ఀ% శిశు సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, %ఐ=ఐూ% సంయుక్తంగా సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. సమాజంలో మహిళల స్థానం బలోపేతం చేయడం, వివక్షను తగ్గించడం, సమాన హక్కులు, సమాన అవకాశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమపు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

నెలపాటు ఈ జాతీయ ప్రచారాన్ని నాలుగు థీమ్ వారాలుగా విభజించినట్లు వివరించారు.

1వ వారం: మహిళల ఆర్థిక శక్తివంతత

మహిళల ఆర్థిక పాత్రపై అవగాహన. స్వయం ఉపాధి, లు, నైపుణ్యాభివృద్ధి, చిన్న వ్యాపారాల్లో వృద్ధి. మహిళల ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన ప్రభుత్వ పథకాల ప్రచారం. 2వ వారం: పురుషులు%–%మహిళలకు సమాన వనరులు విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలు, ఆస్తి, ప్రభుత్వ సేవల్లో సమాన అవకాశాలు. వనరుల పంపిణీ, అవకాశాల ప్రాప్తిలో వివక్ష నిర్మూలన. సమాన హక్కులపై చట్టాల అవగాహన. 3వ వారం: మహిళలు %ఀ% బాలికల భద్రత ు స్వేచ్ఛాయుత ప్రయాణం భయరహిత వాతావరణం సృష్టించడం. ?పబ్లిక్ ప్రదేశాలు, రవాణా వ్యవస్థల్లో భద్రతా చర్యల బలోపేతం. విద్యాసంస్థలు/ఉద్యోగాలకు బాలికలు స్వేచ్ఛగా వెళ్లేలా అనుకూల వాతావరణం. 4వ వారం: చెల్లింపు లేని గృహపనులపై అవగాహన ??మహిళలపై అధికమవుతున్న గుర్తింపు. ఈ పనులకు సామాజిక విలువ పెంపు.ృహపనుల్లో పురుషుల భాగస్వామ్యంపై ప్రచారం, చర్చలు, వర్క్‌షాప్‌లు. నిర్వహించాలని జేసి సూచించారు. ఈ నెలపాటు జాతీయ ప్రచారం ద్వారా లింగ సమానత్వం, మహిళా భద్రత, స్వావలంబన, న్యాయం, గౌరవం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నర్సయ్య, డీఈవో క్రిష్టప్ప, ఐసిడిఎస్ సీడీపీఓ గాయత్రి, డిఆర్డిఏ ఏపీఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 నుంచి ఇంటర్ మీడియట్ వరకు హిందీ పోటీ పరీక్షలలో పాల్గొనదలచిన పాఠశాలలు, కాలేజీలకు నవంబర్ 30వ తేదీన చివరి అవకాశం

## హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి.



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 25:** హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలలో 6వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు వారి వారి పాఠశాలలోని హిందీ పాఠ్యపుస్తకాలలోని విషయాలమీద నిర్వహించబడే పోటీ పరీక్షలలో విద్యార్థులను పాల్గొనడానికి పాఠశాలలో మరియు కాలేజీలకు నవంబర్ 30వ తేదీ వరకు చివరి అవకాశం కల్పిస్తున్నామని హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మరియు హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. గైబువల్లి మాట్లాడుచూ దేశ అధికార భాష హిందీ ప్రాముఖ్యత తెలియజేయడానికి పాఠశాల స్థాయి నుండే పోటీ పరీక్షల మీద అవగాహన కల్పించడంతో పాటు వారి హిందీ పాఠ్య పుస్తకములలోని విషయాల మీద సంపూర్ణ పట్టు సాధించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల మరియు కాలేజీ స్థాయిలో రెండు విడతలుగా పోటీ పరీక్షలను నిర్వహించడం జరుగుచున్నదని మొదటి విడత పాఠశాల, కాలేజీ స్థాయిలలో డిశంబర్ 8వ తేదీన నిర్వహించబడునని, పాఠశాల మరియు కాలేజీ స్థాయిలో తరగతుల వారిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన అభ్యర్థులకు జనవరి 4వ తేదీన జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పరీక్షలలో హాజరవ్వడానికి అర్హులవుతారని పోటీలలో పాల్గొనిన ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం ఇవ్వబడునని, పాఠశాల స్థాయి మరియు కాలేజీ స్థాయిలలో, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారికి విశిష్ట హిందీ ప్రతిభ రత్న పురస్కార్-2025 అవార్డులను ప్రముఖుల చేతుల మీద ప్రోత్సాహక బహుమతులను, నగదు బహుమతులు అందించబడునని, అదేవిధంగా బెస్ట్ స్కూల్, బెస్ట్ టీచర్, బెస్ట్ హెడ్మాస్టర్/ప్రిన్సిపాల్ అవార్డులు ప్రదానం చేయబడునని తెలిపారు. ఈ పరీక్ష పదవ తరగతి వారికి చాలా ఉపయోగపడుతుందని ఈ పరీక్షకు హాజరు కావడం వలన పదవతరగతి హిందీ అంతిమ పరీక్ష చాలా సులభమవుతుందని తెలిపారు. కావున ఈ అవకాశమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలు మరియు కాలేజ్ వారు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.గైబువల్లి కోరారు.

